


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 158 | కర్నూలు | శనివారం జూలై 05 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## పీ 4 అమలులో కీలక పరిణామం

అమరావతి, జులై 04: పీ-4 అమలులో ఏపీ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తుంది. అందులో భాగంగా పీ 4 భవిష్యత్తు కార్యాచరణపై సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం వెలగపూడిలోని సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీ-4 పథకం సమర్ధవంతంగా అమలు కావడం కోసం రెండు కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పీ -4 అమలు, పర్యవేక్షణ కోసం జిల్లా, నియోజకవర్గ స్థాయి ఛాప్టర్లు ఏర్పాటుకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఈ కమిటీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా, నియోజకవర్గం స్థాయి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. ఇక పీ-4 లోగోను సీఎం చంద్రబాబు ఖరారు చేశారు.ఆగస్టు 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలు, లక్ష మంది మార్గదర్శకులను గుర్తించేలా లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. పీ-4 అమల్లో బాపట్ల జిల్లా నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అదే విధంగా పీ-4 పథకం అమలుపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు దృష్టికి ఎమ్మెల్యేలు తీసుకు వెళ్లారు.



# వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్

**ప్రతి పేదవాడికి నివాస స్థలం**
**రెండేళ్లలో స్థలం..మూడేళ్లలో ఇల్లు**
**జర్నలిస్టులకు స్థలాలపై మంత్రివర్గ కమిటీ**
**టెక్నాలజీ ద్వారా రెవెన్యూ శాఖలో మార్పులు**
**రెవెన్యూ సమీక్షలో సిఎం చంద్రబాబు**
**వివరాలు వెల్లడించిన మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి**



అమరావతి,జులై 4 ):వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. రూ.10లక్షల వరకు విలువైన వారసత్వ భూములకు సచివాలయంలో రూ.100 చెల్లించి సెక్షన్ సర్టిఫికెట్లు పొందే వెసులుబాటు కల్పిస్తున్నట్లు చెప్పారు. రూ. 10లక్షలు దాటిన భూములకు రూ.వెయ్యి చెల్లించి సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలను ఆగస్టు 2లోగా మంజూరు చేయాలని అధికారుల్ని సీఎం ఆదేశించారు. మెజార్టీ రెవెన్యూ సమస్యలను అక్టోబరు 2లోగా పరిష్కరించాలని సూచించారు.రెవెన్యూ శాఖపై సమీక్ష సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. హౌసింగ్ ఫర్ ఆల్‌లో భాగంగా ప్రతీ పేదవాడికి నివాస యోగ్యం అయిన ఇళ్లు ఉండాలని నిర్ణయించామని.. రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. రెండు సంవత్సరాల్లో ఇంటి స్థలం.. మూడు సంవత్సరాల్లో ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రెవెన్యూకు సంబంధించి పది అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఏడాది కాలంగా రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం సమీక్ష చేశారు. సమావేశం అనంతరం మంత్రి అనగాని మీడియాతో మాట్లాడుతూ.. పది లక్షల రూపాయలు వరకూ భూమి విలువ ఉంటే సక్సెన్ సర్టిఫికెట్ కోసం గ్రామ సచివాలయంలోనే 100 రూపాయలు ఫీజు చెల్లించి పొందవచ్చన్నారు. 10 లక్షలపైన విలువ ఉంటే వెయ్యి రూపాయలు ఫీజుగా నిర్ణయించినట్లు తెలిపారు. టెక్నాలజీ ద్వారా రెవెన్యూశాఖలో సమూల మార్పులకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం రీ సర్వే చేయకుండానే ఫోటోల పిచ్చితో ఇష్టానుసారం చేశారని ఫైర్ అయ్యారు. 200-250 ఎకరాలకు మించకుండా బ్లాక్ సిష్టం పెట్టి చేశారన్నారు. రీసర్వేపై ప్రతీ మూడు నెలలకు ఒకసారి రివ్యూ చేస్తామన్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే పాస్ బుక్ క్యూ ఆర్ కోడ్ అనేది భూమి జీపీఎస్ కూడా చూపుతుందని పేర్కొన్నారు. ఆగష్టు 15న పండగ వాతావరణంలో అందరికీ పాస్ పుస్తకాలు అందిస్తామని ప్రకటించారు. ప్రభుత్వ ప్రైవేటు భూములకు వేర్వేరు రంగులతో మ్యాప్‌లు సిద్ధం చేస్తున్నారని.. అధికారులు ప్రోటోకాల్‌పై ఉండిపోవడంతో అన్ని ఇబ్బందులు వస్తున్నాయన్నారు. మంత్రులు ఎవరు వెళ్లినా ప్రోటోకాల్ రెవెన్యూ శాఖ పర్యవేక్షణలో ఆయా డిపార్టమెంట్ అధికారులే చూస్తారన్నారు. సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. శ్మశానాలకు స్థలాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు.జర్నలిస్టు హౌసింగ్‌కు పేదల హౌసింగ్‌కు ముగ్గురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశామని.. మంత్రి వర్గ ఉపసంఘంలో రెవెన్యూ, మున్సిపల్, గృహ నిర్మాణ శాఖామంత్రులు ఉంటారని మంత్రి అనగాని తెలిపారు.

# జల్‌జీవన్ మిషన్‌కు అత్యంత ప్రాధాన్యం

**గత ప్రభుత్వం ఈ పథకాన్ని పట్టించుకోలేదు**
**ప్రకాశం జిల్లాల్లో 1290 కోట్లతో ప్రాజెక్ట్**
**మంచినీటి సమస్య తీర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ**
**వైకాపా బెదిరింపులకు భయపడేది లేదు**
**వారు మళ్లీ అధికారంలోకి రావడం కల్ల**
**ప్రకాశం జిల్లా పర్యటనలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

ఒంగోలు,జూలై4(ఆర్ఎన్ఎ): గత జగన్ ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను పట్టించుకోలేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. దీంతో గ్రామాలకు శుద్ధజలాలన్ని అందించే అవకాశం లేకుండా పోయిందని అన్నారు. అలాగే గత వైసీపీ ప్రభుత్వంలో ప్రకాశం జిల్లాని అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. వెలుగొండ ప్రాజెక్ట్ పనులని పూర్తిగా నిర్లక్ష్యంగా గాలికి వదిలి వేశారని విమర్శించారు. గత పాలకులు రౌడీయిజం, గుండాయిజంలను మాత్రమే నమ్ముకున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం ప్రకాశం జిల్లాలోని మార్కాపురంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. మార్కాపురం మండలం నరసింహాపురం వద్ద రూ. 1290 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులకి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. తమ ప్రభుత్వం కక్ష తీర్చుకునేది కాదని... తప్పులు చేస్తే శిక్షించే ప్రభుత్వమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.





వ్యక్తిగతంగా తనకు ఎవరిపైనా కోపం లేదని చెప్పుకొచ్చారు. కుత్తుకలు కోస్తాం అనే వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడమని అన్నారు. మళ్లీ అధికారంలోకి ఆ పార్టీ నేతలు ఎలా వస్తారో చూద్దామని చెప్పారు. వైసీపీకి 151 సీట్లు వచ్చి... తాను రెండు చోట్ల ఓడినప్పుడు కూడా వారిని ఎదిరించానని గుర్తుచేశారు. సినిమా డైలాగులు నిజజీవితంలో బాగుండవని చెప్పుకొచ్చారు. తలదించుకుని పనిచేస్తున్న వారిని రెచ్చగొట్టవద్దని హితవు పలికారు. సామాన్యులను బెదిరించడం వల్లే వైసీపీకి ఈ దుస్థితి వచ్చిందని పవన్ కల్యాణ్ విమర్శించారు. 'నేను ప్రభుత్వ ఉద్యోగి కొడుకును కాబట్టి ప్రకాశం, నెల్లూరుతో సహా ఐదారు జిల్లాలో తిరిగాను. నెల్లూరులో నాకు ఇంటర్‌మీడియట్ సీట్ ఆనం వివేకానంద రెడ్డి ఇప్పించారు. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకు వచ్చేది ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. సైమన్ కమిషన్‌కి ఎదురొడ్డి నిలిచిన ధైర్యవంతుడు ప్రకాశం పంతులు. ప్రకాశం జిల్లాలో అపారమైన ఖనిజాలు ఉన్నాయి. జగన్ హయాంలో అభివృద్ధిలో ఈ జిల్లాని పూర్తిగా నిర్లక్ష్యానికి గురిచేశారు. దశాబ్దాలుగా వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు. ఒంగోలులో రెండు సంవత్సరాలు, కనిగిరిలో ఆరు నెలలు మేము ఉన్నాం. కనిగిరిలో ఫ్లోరైడ్ సమస్యతో అక్కడి నుంచి మేము వెళ్లిపోయాం. జల్ జీవన్ పనులు మొదటి ప్రయారిటీ ప్రకాశం జిల్లాకి ఇచ్చామని అన్నారు.

## ఆగస్టు 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు

**నెలరోజులపాటు జరుగనున్న వర్షాకాల భేటీ**



న్యూఢిల్లీ,జులై4 : జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. ఆగష్టు 21 వరకు నెల రోజుల పాటు సభా కార్యకలాపాలు జరగనున్నాయి. ఈ మేరకు పార్లమెంట్ సమావేశాల షెడ్యూల్‌కు రాష్ట్రప్రతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలినట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ఆగష్టు 15న స్వాతంత్య దిన వేడుకలు ఉన్నందున 13, 14 తేదీల్లో సమావేశాలు ఉండవని తెలిపారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రవాద దాడిపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. ఈ సమావేశాల్లోనే బీమా సవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశముంది. బీమా రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని 100 శాతానికి పెంచుతున్నట్లు తెలుస్తోంది. బిల్లు ముసాయిదా సిద్ధంగా ఉంది. పహల్గాం ఉగ్రదాడి, ఆ తరువాత చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన విషయాలపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో చర్చించాలని ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్-పాక్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై కూడా ఈ సందర్భంగా చర్చించాలని పట్టుబట్టారు.

## నీట్ యూజీ 2025 ఫలితాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: నీట్ యూజీ-2025 ఫలితాలను మళ్లీ రిలీజ్ చేయాలని కోరుతూ దాఖలైన పిటీషన్‌ను సుప్రీంకోర్టుతిరస్కరించింది. ఓ ప్రశ్నలో తప్పు తలెత్తిన నేపథ్యంలో ఆ ఫలితాలను మళ్లీ ప్రచురించాలని కోరుతూ పిటీషన్ దాఖలైంది. జస్టిస్ పీఎస్ నర్సింహా, ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌పై తీర్పునిచ్చింది. రెండు రోజుల క్రితమే ఇలాంటి పిటీషన్‌ను తిర్కసరించినట్లు ధర్మాసనం తెలిపింది. వ్యక్తిగత పరీక్షలతో డీల్ చేయలేదని కోర్టు చెప్పింది. మల్టిపుల్ కరెక్ట్ ఆన్సర్లు ఉన్న విషయాన్ని అంగీకరిస్తామని, కానీ లక్షల మంది రాసిన పరీక్షల్లో జోక్యం చేసుకోలేమని, ఇదేమీ వ్యక్తిగ కేసు కాదు అని, వేల మంది విద్యార్థులు దీని వల్ల ప్రభావానికి గురయ్యే అవకాశం ఉన్నట్లు సుప్రీంకోర్టు చెప్పింది.నీట్ యూజీ పరీక్ష పత్రంలో తప్పుడు ప్రశ్న వచ్చిందని, ఆ తప్పును సరి చేసి, మళ్లీ ఫలితాలను రిలీజ్ చేయాలని కొందరు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కౌన్సింగ్ ప్రక్రియను ఆపేందుకు స్టే ఇవ్వాలంటూ కోర్టును కోరారు. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.



# కేంద్రం సంచలన నిర్ణయం..

**అలాంటి కంటెంట్ చేస్తే జైలుకే..**



న్యూఢిల్లీ: 'తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే' వారు దేశంలో ఎక్కువై పోయారు. ఈ దేశంలో ఉంటూ.. ఈ దేశం తిండి తింటూ.. ఇక్కడ సౌకర్యాలు అనుభవిస్తూ.. పక్క దేశాలకు సపోర్టు చేస్తున్న వారు చాలా మందే ఉన్నారు. సోషల్ మీడియాలో సొంత దేశానికి వ్యతిరేకంగా పోస్టులు సైతం పెడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం అలాంటి వారికి బుద్ధి చెప్పడానికి సిద్ధమైంది. కేంద్ర హోం శాఖ కొత్త పాలసీ తేబోతోంది. ఈ పాలసీ గనుక అమలైతే దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టే వారికి చుక్కలు కనిపించనున్నాయి.ఈ పాలసీలో భాగంగా దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పెట్టే వీడియో, ఇతర కంటెంట్‌ను గుర్తించనున్నారు. వాటిని బ్లాక్ చేయనున్నారు. ఆ కంటెంట్ పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. దేశానికి వ్యతిరేకంగా కంటెంట్ ఉండే వెబ్ సైట్లపై కూడా చర్యలు ఉండనున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఇంటెలిజెన్స్ ఏజెన్సీలోని అత్యున్నతాధికారులు యాంటీ నేషనల్ పోస్టుల గురించి హోమ్ మినిస్ట్రీకి చెప్పారట. ఈ నేపథ్యంలోనే కేంద్ర కొత్త పాలసీ తేవాలని చూస్తోందట.దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వారిని, వ్యతిరేకంగా పని చేసే వారిని గుర్తించడానికి కేంద్రం ఓ టీమ్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ టీమ్ దేశ వ్యతిరేక కార్యాకలాపాలపై దృష్టి పెడుతుంది. ఖలిస్తానీ టెర్రరిస్ట్ గురుపత్వంత్ సింగ్ పన్నులాంటి వారి ఖాతాలు కూడా ఇండియాలో బ్యాన్ అవ్వనున్నాయి.

## నైపుణ్యం' పోర్టల్‌ను ప్రారంభించండి

**అధికారులకు మంత్రి లోకేశ్ ఆదేశం**

అమరావతి,జూలై 4 ): 'నైపుణ్యం' పోర్టల్‌ను సెప్టెంబర్‌లో ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఉద్యోగ, ఉపాధి కల్పనకు మిషన్ మోడ్ విధానంలో నైపుణ్యం పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తాం. అని అన్నారు. నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో ఉండవల్లిలోని నివాసంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. ఉద్యోగ, ఉపాధి కల్పనకు మిషన్ మోడ్ విధానంలో నైపుణ్యం పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తాం. 90 రోజులపాటు- ఈ కార్యక్రమం చేపడతాం. ఈ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత ఆటోమేటిక్‌గా రెజ్యూమ్ సిద్ధమయ్యేలా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించాను.

# సంపాదకీయం

## సోషలిస్ట్, సెక్యులర్ పదాలు తొలగించాలా..?

భారత దేశం అంటేనే లౌకిక దేశంగా పేరు. ఇపుడా లౌకిక అనే పదాన్నే తీసెయ్యాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయ్. అలాగని ఇది అందరి నుంచీ కాదు.. ఒక సెక్షన్ నుంచి మాత్రమే ఈ తరహా డిమాండ్ వినవస్తోంది. రాజ్యాంగ పీఠికలో సోషలిస్ట్, సెక్యులర్ పదాలు తొలగించాలి దత్తాత్రేయ హ్పసబెలే. రాజ్యాంగ పీఠికలోని సోషలిస్ట్, సెక్యులర్ పదాలను తొలగించాలని ఖీూా నేత చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ఎమర్జెన్సీ సమయంలో ఈ పదాలను కాంగ్రెస్ బలవంతంగా చేర్చిందని, దీనిపై చర్చ జరగాలని దత్తాత్రేయ హ్పసబెలే చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, ఆరెస్సెస్ మాస్క్ తొలిగిపోయిందని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బీజేపీ, ఆరెస్సెస్.. రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తీసుకురావాలని చూస్తున్నాయని.. రాహుల్ గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. ఇందుకు కొనసాగింపుగా ఉపరాష్ట్రపతి ధన్కర్ సైతం ఇదే వాయిస్ వినిపించారు. రాజ్యాంగ పీఠికలో సోషలిస్ట్, లౌకిక అనే పదాలను జోడించడం సనాతన స్ఫూర్తికి విరుద్ధమని అన్నారాయన. 1975లో నాటి ప్రధాని ఇందిరా గాంధీ విధించిన అత్యవసర పరిస్థితి దేశ రాజ్యాంగానికే చీకటి కాలమని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ అన్నారు. సోషలిస్ట్, సెక్యులరిస్ట్ పదాలు ప్రవేశికలో ఉండాలా వద్దా? అనే దానిపై చర్చ జరగాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబెలే చెప్పిన రెండు రోజుల తర్వాత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఈ వ్యాఖ్యలు చేయడంతో ఇదో చర్చనీయాంశమైంది. దిగారు. అంతే కాకుండా సనాతన ధర్మానికి విరుద్ధం అన్న కామెంట్లు సైతం చేశారు. సరిగ్గా ఇదే సమయంలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సైతం ఇదే అంశంపై కామెంట్ చేశారు. కేంద్ర వ్యవసాయ మంత్రి అయిన శివరాజ్ సింగ్.. భారతదేశంలో సోషలిజం అవసరం లేదని అన్నారు. లౌకిక వాదం మన సంప్రదాయం కాదని అన్నారు. ఎమర్జెన్సీలో వీటిని చేర్చారనీ.. ఇది అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలో భాగం కానే కాదని అన్నారాయన. భారత్ మే సమాజ్ వాద్ కీ జరూరత్ నహీ హై, ధర్మ నిరపేక్ష్ హమార సంస్కృతి కా మూల్ నహి హై.. ఔర్ ఇస్లియే పర్ జరూర్ విచార్ హోనా చాహియే.. అన్నారు. దీనర్ధమేంటంటే.. భారతదేశంలో ఈ రకమైన పదాలు మనకు అవసరం లేదని అన్నారు చౌహాన్. కాబట్టి, దీనిపై చర్చించాలి అన్నది ఈ వ్యాఖ్యల సారాంశం. ఒకరకంగా చెబితే.. ఇది ఆర్ఎస్ఎస్ పిలుపునకు పరోక్ష మద్దతుగా భావిస్తున్నారు. లౌకిక వాదం మనది కాదన్న అస్సాం సీఎం హిమంత. ఇక ఇదే అంశంపై మరొక నేత కూడా కామెంట్ చేశారు. ఆయనే.. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ. సోషలిజం, లౌకికవాదం మనవి కావు. పాశ్చాత్య భావనలని, ఈ పదాలకు భారత నాగరికతలో స్థానం లేదని అన్నారు. మీరు కాస్త గట్టిగా ఆలోచిస్తే మన అస్తిత్వ సవాళ్లకే మనం అవకాశమిస్తున్నామని.. ఇదొక చీడ పురుగుగా దేశాన్ని పట్టి పీడిస్తోందని అన్నారు ఉపరాష్ట్రపతి. ఇది వేల సంవత్సరాల నాగరికతను కించ పరుస్తోందని.. ఈ సెక్యులరిజం అన్నది మనదైన సంప్రదాయాన్ని తక్కువ చేసుకోవడం తప్ప మరొకటి కాదని అన్నారు ధన్కర్. ఇది సనాతన ధర్మానికే పూర్తి అవమానకమని కామెంట్ చేశారు ధన్కర్. ఉపరాష్ట్రపతి ధన్కర్ కి రచయిత, మాజీ కర్ణాటక ఎమ్మెల్సీ వీరయ్య రాసిన సంకలనం అంబేద్కర్ సందేశాలు అనే పుస్తకం తొలి కాపీ అందించారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ జగదీప్ ధన్కర్ ఈ కామెంట్లు చేశారు. ఆర్ఎస్ఎస్ అగ్ర నేత నుంచి ఉపరాష్ట్రపతి వరకూ ఈ తరహా కామెంట్లు చేయడంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోంది కాంగ్రెస్. తర్వాత మురుగన్ మానాడు సభలోనూ పవన్ సరిగ్గా ఇలాంటి సెక్యులరిస్టు కామెంట్లు చేశారు. ఇది గత కొంతకాలంగా భారతదేశంలో వినిపిస్తున్న మాట. ఆ మాటకొస్తే మొన్న పూనేకి చెందిన లా స్టూడెంట్ శర్మిష్ట పనోలీ విషయంలోనూ సరిగ్గా ఇలాగే కామెంట్ చేశారు పవన్. దేశంలో సెక్యులరిజం అంటే అది హిందుత్వ వాదులను అనడానికి మాత్రమే పనికొచ్చే ఒకానొక వెసులుబాటు కాదని కామెంట్ చేశారాయన. ఈ ధోరణి వెనక రాజ్యాంగంలోని ఈ సెక్యులరిస్ట్ పదాలే కారణమన్నది వీరందరి వాదనగా తెలుస్తోంది. 1976లో అత్యవసర పరిస్థితి సమయంలో 42వ రాజ్యాంగ సవరణలో భాగంగా లౌకిక, సోషలిస్ట్ అనే రెండు పదాలను ప్రవేశికలో చేర్చారు. అత్యవసర పరిస్థితి తర్వాత అధికారంలోకి వచ్చిన జనతా ప్రభుత్వం 42వ సవరణ ద్వారా రాజ్యాంగంలో చేసిన అనేక ఇతర మార్పులను తిప్పికొట్టినప్పటికీ, అది సోషలిస్ట్, సెక్యులరిస్ట్ అనే పదాలను అలాగే ఉంచింది. వాస్తవానికి, 2014లో నరేంద్ర మోడీ నేతృత్వంలో బిజెపి తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత, నాటి బిజెపి అధ్యక్షుడు అమిత్ షా 2015లో పార్టీ లైన్‌ను స్పష్టం చేశారు. నేటి పీఠిక అలాగే ఉండాలని బిజెపి విశ్వసిస్తుంది. దానిని మార్చాల్సిన అవసరం లేదని అన్నారు. బేసిగ్గా చూస్తే ఇప్పటి వరకూ భారత్ కి రక్షణ కవచం ఈ లౌకిక వాదమే. పాకిస్థాన్ లా ఒక మత తత్వ దేశంగా భారత్ మారితే.. దాని విస్తృత రూపం రేపటి రోజున మరొక విధంగా మారే అవకాశం లేక పోలేదు. కానీ బీజేపీ చూస్తుంటే భారత్ ని లౌకిక వాదం నుంచి పక్కకు తప్పించేందుకు తీవ్ర యత్నాలు చేస్తున్నట్టే కనిపిస్తోందని అంటారు రాజ్యాంగ నిపుణులు. ఏం పాకిస్థాన్ మన నుంచి విడిపోయి ఇస్లామిక్ కంట్రీగా మారినపుడు మన దేశం హిందూ దేశం ఎందుకు కాకూడదన్నది రెగ్యులర్ గా సంఘ్ పరివార్ సభ్యులు వేసే ప్రశ్న. వీరి ఆలోచన ప్రకారం భారత దేశం ఇప్పటి వరకూ లౌకిక వాదం, సామ్యవాదం ద్వారా నష్టపోయినట్టుగానే చెప్పాల్సి ఉంటుంది. సోషలిస్ట్, సెక్యులర్ పదాలు తొలగిస్తే ఏం జరుగుతుంది? ఒక వేళ సోషలిస్ట్, సెక్యులర్ అనే పదాలు తొలిగిస్తే ఏం జరుగుతుంది? అని చూస్తే అది దేశ స్వరూప స్వభావాలను పూర్తిగా మార్చే అవకాశం కనిపిస్తోంది.

# మద్యం పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్,

### గ్రామీణ ప్రాంతాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు,



ఎమ్మిగనూరు ,జులై ,4 (శ్రీ చక్ర): ఎమ్మినూరు పట్టణంలోని జోరుగా విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు రైతులు, మహిళలు ఆరోపిస్తున్నారు. ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో చుట్టుప్రక్కల గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కొక్క గ్రామంలోని కిరాణా షాపుల్లో, హోటల్లో , చిన్న చిన్న వ్యాపార దుకాణాలలో జోరుగా మద్యం విక్రయాల జరుగుతున్నాయని పలు గ్రామీణ ప్రాంతా మహిళలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న బెల్ట్ దుకాణ యజమానులకు మూడు పూలు, ఆరు కాయలుగా మారినట్లు సమాచారం. సంబంధిత పోలీస్ అధికారులు మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామీణ ప్రాంత మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెల్ట్ దుకాణాలు జోరుగా కొనసాగుతున్నాయని మద్యం వ్యాపారాన్ని అరికట్టాలని, మద్యం పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ కన్వీనర్ ఎస్.మునెప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని ఎక్సైజ్ సిఐకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పి.వై.ఎల్ డివిజన్ కన్వీనర్ ఎస్.మునెప్ప మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణ పరిధిలో ఉన్న మద్యం దుకాణాల యాజమాన్యాలు సమయపాలన పాటించడం లేదని అన్నారు. డబ్బే ధ్యేయంగా వ్యాపారం కొనసాగిస్తూ, ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని తెలిపారు. అనధికారకంగా బెల్ట్ షాపుల రూపంలో పట్టణంలో చాలామంది దుకాణాలలో ఉదయం 5 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు మద్యాన్ని అమ్ముతున్నారని తెలియజేశారు. మరికొన్నిచోట్ల మద్యం షాపుల వారే పక్కనే ఉన్న చిరువ్యాపారస్తుల ద్వారా మద్యం బాటిళ్లను అధిక ధరలకు ప్రజలకు అమ్ముతున్నారని అన్నారు. మద్యం గొలుసు వ్యాపారం జరుపుతున్న వారిపై నేటి వరకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. అంతేకాకుండా కర్ణాటక మద్యం బాటిళ్లను విచ్చలవిడిగా టెట్రా ప్యాకెట్ల రూపంలో అమ్ముతున్నారని తెలిపారు. ప్రధానంగా సోగుణూరు రోడ్డు నందు మద్యం వ్యాపారస్తుల ద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇదే విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అలాగే పెద్ద బావి దగ్గర ఉన్న వైన్ షాప్ ద్వారా కూడా అప్పుడప్పుడు అల్లర్లు జరగడం వలన కాలనీ మహిళలు ,చిన్నారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కావున అధికారులు తక్షణమే స్పందించి బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిపై, మద్యం రూపంలో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు, మహిళలకు చాలా ఇబ్బందులు పడుతున్న చోట వైన్ షాపులను తొలగించి మరో చోటుకు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ నాయకులు రాజు,మధు,బుజ్జన్న,వీరంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# జాలవడి గ్రామం వైపు కన్నెత్తి చూడని గ్రామ సచివాలయం సర్వేయర్ ఎక్కడ....?

### నెల రోజుల నుండి గ్రామ ప్రజలకు అందుబాటులో లేని సచివాలయం సర్వేయర్, పట్టించుకోని మండల రెవెన్యూ అధికారులు, గ్రామంలోని పేరుకుపోతున్న రెవెన్యూ సమస్యలు, పట్టించుకునే వారేరి,







పెద్దకడబూరు, జూలై, 4 (శ్రీ చక్ర ):- పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవడి గ్రామంలో రోజురోజుకు కుప్పలు,తేప్పలుగా పెరిగిపోతున్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించే నాధుడే కరువయ్యాడని గ్రామంలోని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి అంటూ మండల రెవెన్యూ కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన పట్టించుకునే నాధుడే కరువయ్యాడని అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని రెవెన్యూ సమస్యలను పరిష్కరించే గ్రామ సచివాలయం సర్వేయర్ గత నెల రోజుల నుండి జాలవడి గ్రామం వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవని అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాలవడి గ్రామంలోని ప్రజలు పలుమార్లు సచివాలయం సర్వేయర్ కు మా యొక్క భూములను కొలత వేసి హద్దులు చూపండి మహాప్రభు అని గత నెల రోజుల నుండి ఫిర్యాదు చేసినా కూడా రేపు వస్తా, మాపొస్తా అంటూ గత నెల రోజుల నుండి ఇవే కుంటి సాకులు చెప్పుకుంటూ కాలక్షేపం గడిపేస్తున్నారని ఫిర్యాదు దారులే స్వయంగా చెబుతున్నారు. ఇదే విషయంపై పెద్దకడబూరు మండల రెవెన్యూ అధికారికి పలుమార్లు ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామంలోని రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న భూ రెవెన్యూ సమస్యలను పరిష్కరించకుండా సచివాలయం సర్వేరు, వీఆర్వో గ్రామంలోని ప్రజల పట్ల సమస్యలను పరిష్కరించకుండా చాలా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని గ్రామంలోని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సచివాలయం సర్వేయర్ భూముల్ని కొలతలు వేయకుండా, హద్దులు చూపకుండా గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడకుండా చాలా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఇదే విషయంపై పలుమార్లు మండల తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ విషయంపై మండల తహసిల్దార్ ని “శ్రీ చక్ర ప్రతినిధి” ఫోన్ ద్వారా వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాకపోవడం గమనార్హం.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయి

### అశోక్ నగర్ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించిన మంత్రి టి.జి భరత్





కర్నూలు, జూలై 4 (శ్రీచక్ర): తమ ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 45వ వార్డు అశోక్ నగర్ లో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులతో మాట్లాడి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఏ ఏ పథకాలు అందుతున్నాయో వివరాలు అడిగారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కింది స్థాయి నుండి పై స్థాయి నాయకుల వరకు అందరం ఇంటింటికి తిరిగి ఏడాది పాలనను ప్రజలకు వివరిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం చేసిన మంచి పనులు వివరించి ప్రజలు ఏమైనా సమస్యలు చెబితే తెలుసుకొని పరిష్కరించే దిశలో ముందుకు వెళ్తున్నాం అన్నారు. మాటిచ్చిన విధంగా అన్ని హామీలు నెరవేరుస్తున్నట్లు చెప్పారు. త్వరలో మరిన్ని పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. కర్నూలు నగరంలో రోడ్డు వెడల్పు పనులు చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు ప్రధానంగా మెడికల్ కాలేజీ ఎదురుగా రోడ్డు చిన్నగా ఉన్న నేపథ్యంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఈ విషయంలో ఇప్పటికే సంబంధిత దుకాణాల యజమానులతో మాట్లాడినట్లు చెప్పారు. నెలకు రూ.300ల అద్దె చొప్పున 25 సంవత్సరాల వరకు షాపులు కేటాయించి, ఆ తర్వాత మళ్లీ వారికే కేటాయించేలా రెన్యువల్ చేసే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చిన డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు అలాగే చైతన్య నగర్ లో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు ప్రహరీ గోడ ఏర్పాటు చేస్తానని టి.జి భరత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు ధరూర్ జేమ్స్, ముంతాజ్, సంజీవలక్ష్మి, సీనియర్ నాయకులు ఆకేపోగు ప్రభాకర్, కార్పొరేటర్లు మాణిక్యమ్మ, పరమేశ్, మాజీ కార్పొరేటర్ సుంకన్న తదితరులు పాల్గొన్నారు,

# జాలవడిలో పోలింగ్ బూతుల పరిశీలన,



పెద్దకడబూరు ,జూలై, 4( శ్రీ చక్ర):- మంత్రాలయం నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు జాలవడి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోనిఅదన పుగదులనుపరిశీలించారు. గ్రామంలోని ఓటింగ్ శాతం పెరగడం వల్ల ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పోలింగ్ కేంద్రాలను కూడా పెంచాలనే ఉద్దేశంతో గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న పోలింగ్ బూత్ కేంద్రాలను తహసిల్దార్ గీత ప్రియదర్శిని పరిశీలించారు. వీరి వెంట మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జర్మియ, జాలవడి బి ఎల్ ఓ.ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.



### భీమవరం పట్టణంలో చెత్త నిర్మూలనకు పక్కా ప్రణాళికను రూపొందించి అమలు చేయాలి. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.





భీమవరం జూలై 4( శ్రీచక్ర)శుక్రవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పట్టణ పారిశుద్ధ్యానికి తీసుకోవలసిన చర్యలపై భీమవరం ఆర్డీవో మరియు మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి, మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్యం మెరుగుదలకు ఎన్ని చర్యలు చేపట్టిన నామ్ కే వాస్తే అనే చందంగా ఉందని తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. శానిటరీ ఇన్స్పెక్టర్లకు ఇచ్చిన వాకీటాకీలను ఎందుకు వినియోగించడం లేదని గట్టిగా ప్రశ్నించారు. రేపటినుండి వాకి టాకీలు కచ్చితంగా వినియోగించాలని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది తప్పనిసరిగా వారికి ఇచ్చిన ఐడెంటిటీ కార్డు, యూనిఫామ్, గ్లౌజులు, రైన్ కోట్స్ వినియోగించాలన్నారు. యూనిఫామ్ లేకుండా విధులు నిర్వహిస్తే మున్సిపల్ సిబ్బంది ప్రజలకు ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. పట్టణం మొత్తం వీధి వీధిన ఫాగింగ్ చేయడానికి తేదీలు వారిగా చార్ట్ ప్రిపేర్ చేయాలని సహాయ కమిషనర్ను ఆదేశించారు. అలాగే వీధులలో డ్రై వేస్ట్ తొలగింపుకు వారానికి రెండుసార్లు చార్ట్ ను రూపొందించాలన్నారు. ప్రజలు చెత్త నిర్మూలనకు ఏమి చేయకూడదు, ఏమి చేయాలి అనే వివరాలతో కరపత్రాలను రూపొందించి పంపిణీ చేయాలని తెలిపారు. ప్రజలు, వాణిజ్య సముదాయాల యజమానులు, తోపుడుబండ్ల వ్యాపారులకు చెత్త నిర్వహణపై పూర్తి అవగాహన కల్పించాలని, అప్పుడే చెత్తను నియంత్రించగలమని స్పష్టం చేశారు. ఒకటికి, రెండుసార్లు అవగాహన కల్పించిన అనంతరం కచ్చితంగా పెనాల్టీలను వేయాలని ఆదేశించారు. ఈ నెలాఖరు నాటికి కంటికి కనిపించే అంత స్పష్టంగా పారిశుద్ధ్య నిర్వహణ ఉండాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో భీమవరం ఆర్డీవో మరియు మున్సిపల్ కమిషనర్ కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, సహాయ కమిషనర్ ఏ.రాంబాబు, మున్సిపల్ ఇంజనీర్ పి.త్రినాధ రావు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జైలు మరియు మహిళా జైలును తనిఖీ చేసిన న్యాయమూర్తి





కర్నూల్ లీగల్, జులై 4 (శ్రీ చక్ర ) : కర్నూలు జిల్లా కేంద్ర కారాగారము మరియు మహిళ కారాగారాములను కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జడ్జి జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్" గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. జైలులో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు. లకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళు వయస్సు పై బడిన ఖైధిలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. ఖైధి లకు అందించే ఆహారాన్ని, రేషన్ ను వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైధి లను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు.ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారిని సంప్రదించవచ్చును అన్నారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, లాయర్ శివరాం మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# అల్లూరి పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు, జులై 4 (శ్రీచక్ర): దేశ స్వాతంత్ర్య పోరాటంలో మన్యం వీరుడు, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పాత్ర ఎంతో కీలకమైందని ఆయన పోరాటస్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయనచిత్రపటానికి పూలమాలలువేసినివాళులర్పించారు.ఈసందర్భంగాకమిషనర్ మాట్లాడు తూ.. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి బ్రిటీష్ వారిపై పోరాడారని వారిని స్మరించుకోవడంజాతిఎప్పటికీమరవకూడదన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ వారిపై పోరాడి ప్రాణ త్యాగం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, సూపరింటెండెంట్ రామక్రిష్ణ, స్వర్ణలత, మంజూర్ బాష, సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ బాడీస్ (నీటి వనరులు, చెరువులు)లో ఆక్రమణలు ఉండకూడదు:జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. బి.నవ్య





కర్నూలు, జూలై 04 (శ్రీచక్ర): హై కోర్ట్ ఆదేశాల మేరకు వాటర్ బాడీస్ (నీటి వనరులు, చెరువులు)లో ఆక్రమణలు ఉండకూడదని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నీటి వనరులు మరియు చెరువు ల ఆక్రమణ లకు సంబంధించి జిల్లా స్థాయి వాచ్ డాగ్ కమిటీ సమావేశాన్ని ఇంచార్జి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఆదోని, కోసిగి, సి.బెలగల్, కోడుమూరు లో ఆక్రమణలను గుర్తించడం జరిగిందన్నారు.. వాటర్ బాడీస్ ఆక్రమణ లపై హై కోర్టు లో పిల్ ఉందని, ఇందుకు సంబంధించి ఎప్పటికపుడు నివేదిక పంపాల్సి ఉంటుందని, అందువల్ల ఇందుకు సంబంధించి తీసుకున్న చర్యలపై నివేదిక పంపాలని ఇంచార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వాటర్ బాడీస్ లో గుడిసెలు వంటి తాత్కాలిక ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు..గుడిసెలు వేస్తున్న సమయంలోనే ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండి, వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.. ఆక్రమణ లకు సంబంధించి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్పొరేషన్, మున్సిపాల్టీ, పంచాయతీలలో నీటి వనరులున్న ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదని ఇంచార్జ్ కలెక్టర్ డీపీఓ, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. సమావేశం లో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, సర్వే ఏడి మునికన్నన్, కర్నూలు అర్బన్ తహసిల్దార్ రవి, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్,సి. బెళగల్ తహసీల్దార్ వెంకటలక్ష్మి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పత్తి కొండ ఆర్డీవో భరత్ నాయక్ పాల్గొన్నారు..

# అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రజలకు సేవలు చేద్దాం :జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్.బి. నవ్య



కర్నూలు, జూలై 4 (శ్రీచక్ర): పోరాట యోధులు స్వాతంత్ర సమరయోధుడు మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రజలకు సేవలు చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్.బి.నవ్య అల్లూరి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు మరియు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ బి. నవ్య మాట్లాడుతూ... అల్లూరి సీతారామరాజు జన్మదినం సందర్భంగా పోరాట యోధుడు , స్వాతంత్ర సమరయోధుడు కి ఘనంగా నివాళు లు అర్పించుకోవడం మన బాధ్యత, ఆయన స్ఫూర్తితో మనం దేశభక్తి ని మరింత పెంచుకోవడం మరియు దేశ ప్రజలకు సేవ చేయడం మన కర్తవ్యం అని అన్నారు. ప్రభుత్వ సేవలో మనం ఉన్నాం కావున ఆ మహానుభావుడి స్ఫూర్తితో మనం ప్రజలకు మరింత గా సేవలు చేయాలని కోరారు. గిరిజన సంఘం నాయకులు గిరిజనుల పట్ల జరుగుతున్న అనవానతలను తెలిపారు. వాటిని దృష్టిలో పెట్టుకొని సరిచేసే చర్యలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీలకు చెందిన సమస్యలను వెరిఫై చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మన జిల్లాలో ఉన్న ట్రైబల్ గ్రామాలకు మౌలిక వసతులు ,కావలసిన త్రాగు నీరు ,రోడ్లు ,కరెంటు మొదలగు సమస్యలను జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేస్తూ ఉండడం జరుగుతుందని ఇంకా మిగిలిపోయినవి ఏవైనా ఉంటే వాటిని కూడా జిల్లా అడ్మినిస్ట్రేషన్ అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చి పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సీఈవో సెట్కూర్ వేణుగోపాల్ మాట్లాడుతూ... తెలుగువీర లేవరా దీక్షబోని సాగర అంటూ తెలుగుజాతిని చైతన్య పరిచిన అల్లూరి సీతారామరాజు కు ఘనంగా నివాళులు అర్పించుకుంటున్నాను ,ఆయన స్ఫూర్తితో ప్రజలకు సేవలు చేస్తామని, అల్లూరి సీతారామరాజు జీవితంలో జరిగిన సంఘటనలు సభికులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ కేజీబీవీలో సీట్లు పెంచి గిరిజనులకు తప్పక ప్రవేశాలు కల్పించాలని, అన్యాయం జరిగిన గిరిజనులకు రావలసిన ఇంటి స్థలాలు, ఇండ్లు, కాంపెన్సేషన్ లు మొదలగు బెనిఫిట్స్ అన్ని వెంటనే ఇప్పించే చర్యలు తీసుకోవాలని, ప్రతి మూడవ శనివారం ఎస్సీ /ఎస్టీ గ్రీవెన్స్ కు ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సమావేశానికి డి.అర్.ఓ. వెంకటనారాయణ మ్మ ,సెట్కుర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్, ఇన్చార్జి ట్రైబల్ ఆఫీసర్ ( యస్ డిసి) కొండయ్య, కలెక్టరేట్ ఏవో శివ రాముడు,టూరిజం అధికారి విజయ, సివిల్ సప్లై డైరెక్టర్ మహేష్ నాయుడు, తాహసిల్దార్ రమేష్, కలెక్టరేట్ సూపరిన్డెంట్లు గోవింద్ సింగ్, వెంకటేశ్వర్లు,శ్రీనాథ్,ఇంద్రాణి, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు ఎరుకల రాజు, కుశలన్న, హరి ,ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రామరాజు, చంద్రప్ప, వెంకటేష్, లంబాడ సంఘం నాయకులు యోగేష్ నాయక్, శంకర్ నాయక్, కైలాష్ నాయక్ లు మరియు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# మొహరంను ప్రశాంతంగా జరుపుకోండి

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు

అందరూ సోదరభావంతో మెలగాలి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, జూలై 4 (శ్రీచక్ర): మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం జిల్లా ప్రజలకు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించి గొడవలకు దిగితే చట్టపరమైన చర్యలుంటాయన్నారు. గ్రామ పెద్దలు, చిన్న, పెద్ద తేడా లేకుండా ఉత్తేజభరితంగా జరుపుకునే ఈ వేడుకలలో అల్లర్లకు తావుండరాదన్నారు.అందరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. చిన్న సరిగెత్తి, పెద్ద సరిగెత్తి మరియు జలధి కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ముగిసే విధంగా సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. చట్ట విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మొహరం వేడుకలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించామన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం -టీడీపీ ఇన్చార్జి ఎన్ రాఘవేంద్రరెడ్డి



మంత్రాలయం, జూలై 4, (శ్రీచక్ర) : ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని మంత్రాలయం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి, మంచాల సొసైటీ సహకార సంఘం చైర్మన్ ఎన్ రామకృష్ణారెడ్డి, టిడిపి యువ నాయకులు ఎన్ రాకేష్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాధవరం తెదేపా కార్యాలయంలో మంత్రాలయం , కౌతాళం మండలానికి చెందిన బాధితులకు మంజూరైనసీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామన్నారు. మంత్రాలయం గ్రామానికి చెందిన ప్రదీప్ కు రూ. 41,250 లు, చెట్నీహళ్లి గ్రామానికి చెందిన వడ్ల నరసింహులు కు రూ. 41,556 చిలకలడోన గ్రామానికి చెందిన దాసరి వరలక్ష్మి కి రూ. 20 వేలు, గోందుపోగుల ప్రకాష్ కు రూ. 75 వేలు, అలాగే కౌతాళం మండలం లోని కౌతాళం చాకలి నాగవేణికి రూ. 40,503 లు ,యం. వినోద్ కు రూ. 32,900 రూపాయలు, హల్వి గ్రామానికి చెందిన లలితకురూ. 36 ,200 రూపాయలు చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. మొత్తం రూ. 2,87,409 రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం టీడీపీ నాయకులు చావిడి వెంకటేష్ ,వరదరాజు , కమ్మరి నరసింహులు , రాఘవేంద్ర , శివ కుమార్ , కౌతాళం మండల టీడీపీ నాయకులు సతీష్ నాయుడు , సురేష్ నాయుడు ,టిప్పు సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# డానిష్ ఆస్ఫాల్ట్ రీ-ఇన్ఫోర్సింగ్ టెక్నాలజీ రోడ్డు పైలెట్ ప్రాజెక్టు ప్రారంభించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి






బనగానపల్లె, జూలై 4 (శ్రీచక్ర): డానిష్ ఆస్ఫాల్ట్ రీ-ఇన్ఫోర్సింగ్ టెక్నాలజీ రోడ్డు పైలెట్ ప్రాజెక్టును శుక్రవారం బనగానపల్లె లో మంత్రి బీసీ బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడారు. చంద్రబాబు ఒక విజనరీ లీడర్.. ఆయన నిరంతరం కొత్త టెక్నాలజీని అన్వేషిస్తుంటారు.. ఇతర దేశాల్లో రోడ్లకు సంబంధించి వస్తున్న అధునాతన టెక్నాలజీలను అందిపుచ్చుకోవాలనేది ఆయన విధానం.. ఆయన ఆలోచనలు, అందిస్తోన్న ప్రోత్సహంతో ఇటువంటి కొత్త విధానాలకు శ్రీకారం చుడుతున్నాం. గతంలో 20 టన్నుల సామర్థ్యం గల లారీలు మన రోడ్లపై తిరిగేవి.. అయితే నేడు సిమెంట్, గ్రానెట్ ఫ్యాక్టరీల రాకతో దాదాపు 80 టన్నులకు పైగా బరువులతో లారీలు తిరుగుతున్నాయి.. దీంతో కేవలం 3 ? 4 ఏళ్లలోనే రహదారులు దెబ్బతింటున్నాయి.. వీటికి తగినట్లుగానే మన రోడ్ల సామర్థ్యం కూడా పెంచుకోవాల్సిన అవసరం ఉంది. నేడు ఇటువంటి పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రిగారి సూచనల మేరకు ఈ రహదారిని ప్రయోగాత్మకంగా ప్రారంభించాం. డెన్మార్క్ కు చెందిన ఈ ఆధునాతన టెక్నాలజీని.. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన హీత్రో ఎయిర్‌పోర్ట్ (ఐఐ), దుబాయ్ మెట్రో, ఎ7 మోటార్‌వే (జర్మనీ) లాంటి ప్రాజెక్టుల్లో ఇప్పటికే విజయవంతంగా ఉపయోగించారు. సాధారణంగా ఒక్క కి.మీ కు రోడ్డు నిర్మాణానికి రూ. 24 లక్షలు ఖర్చవుతోంది.. నేడు ఈ టెక్నాలజీ ద్వారా అది రూ. 28 లక్షలకు పెరుగుతుంది.. అయితే రోడ్ల జీవిత కాల పరిమితి మాత్రం 3 సంవత్సరాల నుంచి దాదాపు 8 ? 10 సంవత్సరాలకు పెరగనుంది. ఆయా ప్రాంతాల్లో భూమిలో బలాన్ని బట్టి కూడా ఈ రోడ్ల జీవిత కాల పరిమితి మరింత పెరిగే అవకాశం కూడా లేకపోలేదు. రాష్ట్రంలో అధునాతమైన టెక్నాలజీలను అందిపుచ్చుకుని, ప్రజలకు మెరుగైక రవాణా సౌకర్యాల కల్పించాలన్నదే మన ముఖ్యమంత్రి అభిలాభ. ఈ పైలెట్ ప్రాజెక్టు ద్వారా వచ్చే ఫలితాలపై ముఖ్యమంత్రి చర్చించి, వారి సూచనలు, సలహాల మేరకు తదుపరి నిర్ణయం తీసుకుంటాం. ఈ ట్రయిల్ రన్ విజయవంతం అయితే దీన్ని ఏ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ముందుకు తీసుకెళ్లడం... లేదంటే ఇంతకంటే తక్కువ వ్యయంతో, ఎక్కువ నాణ్యతతో కూడిన టెక్నాలజీలను అందిపుచ్చుకునేందుకు ఆలోచిస్తున్నాం. మనకు గతంలో ఎంతో క్వాలిటీతో కూడిన తారు, మెటీరియల్స్ మనకు లభించేవి.. ప్రస్తుతం 20 ఏళ్ల నాటి నాణ్యత రోడ్లలో ఉండటం లేదు. గత ప్రభుత్వంలో చేసిన పాపాలు మనల్ని మనల్ని వెంటాడుతున్నాయి.. ఆ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఏ ఒక్క రోడ్డును పట్టించుకున్న పాపాన పోలేదు. నేడు గతంలో పాడైన రహదారులను మరమ్మతులును పూర్తి చేయడానికి వనరుల కొరత నెలకొంది. గత ప్రభుత్వంలో అనేక గ్రాంట్ లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ నిధులు కేటాయించకపోవడం వల్ల నేడు మా ప్రభుత్వం రూ. 2 వేల కోట్ల అప్పులు తీర్చాల్సిన పరిస్థితి. అభివృద్ధితో కూడిన నాయకత్వం.. అరాచక నాయకత్వానికి మధ్య వ్యత్యాసంను నేడు ప్రజలంతా చూస్తున్నారు. నేడు నిత్య విద్యార్థిగా మన గౌరవ ముఖ్యమంత్రి పనిచేస్తుంటారు.. ఆయన సూచనల మేరకు గుజరాత్, అస్సాం వంటి రాష్ట్రాల్లో పర్యటించి అక్కడి రోడ్లను పరిశీలించడం జరిగింది. అస్సాం వంటి ప్రాంతాల్లో నిరంతరం వర్షాలు పడుతుంటాయి.. అయినప్పటికీ అధునాతన టెక్నాలజీలతో కూడిన రహదారులు వేయడం వల్ల అక్కడ మన్నిక సాధ్యమవుతోంది. నేను మంత్రి అయిన తర్వాత.. రాష్ట్రంలో ఏ ప్రాంతానికి రాని అవకాశం నేడు సంజామల మండలానికి రావడం నిజంగా ఈ ప్రాంత వాసుల అదృష్టం. ఈ రోడ్లకు సంబంధించి నాణ్యతా ప్రమాణాల విషయంలో సాంకేతికంగా కూడా పరిశీలించి, పరిశోధించి.. అంతిమంగా సీఎంగారి సూచనల మేరకు ఒక నిర్ణయానికి రావడం జరుగుతోంది. ఇప్పటికే రాష్ట్రంలో అనేక రహదారుల నిర్మాణం ప్రారంభించాము.. వాటిని కూడా త్వరలో అత్యంత వేగంగా పూర్తి చేస్తాం. ఈ సమావేశంలో ఆర్ ఉ బీ శాఖ ఈ ఎన్ సీ రామచంద్ర ప్మాట్లాడుతూ డానిష్ ఆస్ఫాల్ట్ రీ-ఇన్ఫోర్సింగ్ అనే టెక్నాలజీ ద్వారా రోడ్ల జీవిత కాల పరిమితి దాదాపు 10 ఏళ్ల వరకు పెరుగుతోంది. అదే సమయంలో ఆయా రోడ్లపై గుంతలు, గోతులు పడే పరిస్థితి తగ్గుతోంది. హెవి వెహికల్స్ వెళ్లిన ఈ టెక్నాలజీ ద్వారా ఆయా రోడ్లపై భారం పడదు. ఈ రోడ్లలో రెండు రకాల ఫైబర్లను కలిపి వాడటం వల్ల రోడ్డును బలోపేతం చేయడంతో పాటు, జీవిత కాల పరిమితిని కూడా పెంచుతోంది. నేడు డెన్మార్క్ చెందిన డానిష్ ఫైబర్ వారు.. ట్రయిల్ రన్ కింద చేపట్టడం జరిగింది.. ఇక్కడ వచ్చిన ఫలితం ఆధారంగా రాష్ట్ర మొత్తంగా ఈ విధానం అవలంభించడంపై మంత్రి సూచనలకు అనుగుణంగా పనిచేస్తాం అన్నారు.

# క్షయ వ్యాధి కుటుంబ సభ్యులకు పోషకాహారకిట్లు పంపిణి.

### అడిషనల్ జిల్లా వైద్యాధికారుణి భరతలక్ష్మి హాజరు.





రామచంద్రపురం, జూలై 4(శ్రీచక్ర) రామచంద్రపురం మండలం నర్సాపురుపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి భరతలక్ష్మి హాజరై క్షయ వ్యాధి గ్రస్తులవారి కొరకు వారి కుటుంబ సభ్యులకు పోషకాహార కిట్లులను, గ్రామ సర్పంచ్ చాప్రాడి వరలక్ష్మి తో కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా గ్రామంలో ప్రజలతో క్షయ వ్యాధి ప్రతిజ్ఞ చేయించినారు. జిల్లాలో ఏడు ట్రీట్మెంట్ యూనిట్లలో ప్రస్తుతం 780 కేసులు చికిత్స పొందుతున్నారని, టీబి ముక్తభారత్ అభియాన్ లో భాగంగా క్షయ వ్యాధి గల వ్యక్తులతో దగ్గర సంబంధం గల వారికి, ఇమ్యూనిటీ తక్కువగా ఉన్న వారికి, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రస్తుతం స్క్రీనింగ్ చేస్తున్నామని, వ్యాధిని త్వరగా గుర్తించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. రామచంద్రపురం ట్రీట్మెంట్ యూనిట్లో ప్రస్తుతం 124 కేసులతో చికిత్స పొందుతున్నారని, వారిలో 15 మంది కో ఇన్ఫెక్షన్ ఉంచిన వారికి ప్రత్యేక చికిత్స అందిస్తున్నామని ఈసంధర్భంగా ఆమె తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు చుండ్రు సూరిబాబు ,గ్రామ సర్పంచ్ చాప్రాడి వరలక్ష్మి పోషకాహార కిట్లను అందించుటలో సహకరించారు. డాక్టర్ లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ గ్రామంలో అనుమానిత టీబి లక్షణాలు ఉన్న 23 మందికి కళ్ళే పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిపిఎమ్ఓ వెంకటేశ్వరరావు , డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు , జిల్లా ఎస్టి ఎల్ ఎస్ రాఘవేంద్రరావు , రామచంద్రపురం టి యు ,ఎస్ టి ఎస్ డీ.లీలావతి , ఎస్ టి ఎల్ ఎస్ భాను బేగం , సూపర్వైజర్లు వై వైకుంఠ రావు, జి రత్నం , డి రాజేశ్వరి , గ్రామస్తులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్రాక్షారామంలో పింగళి వెంకయ్యకు ఘన నివాళి



రామచంద్రపురం, జూలై 4 (శ్రీచక్ర)స్వాతంత్ర్య సమరయోధుడు భారత జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 62వ వర్ధంతి సందర్భంగా ద్రాక్షారామంలో ఆయన చిత్ర పటానికి నియోజకవర్గం ఎం.బి.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరంయాట్లమాట్లాడుతూస్వాతంత్ర్యఉద్యమంలో వెంకయ్య కీలక పాత్ర పోషించిన మహనీయుడు అని అన్నారు . ఈసందర్భంగా ఆయన ను స్మృతించుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి శ్రీనివాస్, పెద్దిరెడ్డి సుబ్బారావు, కొత్తగల్ల భీమశంకరం కోటి కొండ పాల్గొన్నారు.

## మన్యం వీరుడి అల్లూరు స్ఫూర్తిని భావి తరాలకు అందించాలి...!ఎంబీసీ సంఘం అధ్యక్షుడు యాట్ల



రామచంద్రపురం, జూలై 4 (శ్రీచక్ర)మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని భావితరాలకు అందించాలని, దాస్య శృంఖలాలతో స్వేచ్ఛకు దూరమైన సమాజంలో పోరాట జ్వాలలు రగిలించిన యోధుడు అల్లూరి సీతారామరాజు అని నియోజకవర్గం ఎం.బి.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు అన్నారు. అల్లూరి 128వ జయంతి సందర్భంగా ద్రాక్షారామ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మన్యం ప్రజల కోసం బ్రిటిష్ పాలకులకు ఎదురు తిరిగిన అల్లూరి పోరాట పంథా చిరస్మరణీయం. తెలుగు జాతి పౌరుషానికి ప్రతీకగా నిలిచిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు. ఆయనలోని పోరాట స్ఫూర్తిని, అణగారిన వర్గాలకు అండగా నిలిచే తత్వాన్ని భావి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి శ్రీనివాస్, పెద్దిరెడ్డి సుబ్బారావు, కోటి కొండ, కొత్తగల్ల భీమశంకరం పాల్గొన్నారు.

# సుపరిపాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం...!

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్





రామచంద్రపురం, జూలై 4 (శ్రీచక్ర)గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం విధ్వంసమే ఆలంబనగా పని చేసిందని, నేడు కూటమి ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం రామచంద్రపురం లోని 24, 25, 26, 27, 28, వ వార్డుల్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిపై ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు పరిచిన హామీలు, సంక్షేమం, అభివృద్ధి గురించి వివరిస్తూ స్వయంగా ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి అభిప్రాయాలను మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. వార్డుల్లో మంత్రి సుభాష్ కు ఘనంగా స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు. ప్రభుత్వ అభివృద్ధిని వివరిస్తూ ప్రజల కష్ట సుఖాలు వింటూ ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భయానకమైన వాతావరణం ఉండేదని, నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రశాంతత నెలకొందని, విధ్వంసం పాలైన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో గాడిన పెట్టి వికాసం దిశగా పయనింప చేస్తున్నారని, సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఇంటింటికి వెళ్లి పలకరిస్తున్నప్పుడు ప్రజల్లో ఆనందం కనిపించిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అమలు చేస్తున్నామన్నారు. కూటమి పాలన పట్ల ప్రజల్లో నమ్మకం, విశ్వాసం ఏర్పడిందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నామన్నారు. ప్రజల కష్టసుఖాలు, అవసరాలు తెలుసుకుని భవిష్యత్తులో మరింత మంచి పాలన అందించే ఉద్దేశంతో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు వెల్లడించారు. గత వైసిపి పాలనలో పెద్ద పెద్ద పరిశ్రమలన్నీ ఇతర రాష్ట్రాలకు తరలిపోయని, దానివల్ల నిరుద్యోగులకు ఇబ్బంది ఏర్పడిందన్నారు. ఆర్థికంగా వెనకబడ్డ రాష్ట్రాన్ని ప్రణాళిక బద్ధంగా గాడిలో పెట్టామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాసంశెట్టి సత్యం, కంచుమర్తి బాబురావు, గౌరీశంకర్,మేడిశెట్టి సూర్యనారాయణ,రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అక్కల రిశ్వంత రాయ్, క్లస్టర్, బూత్ ఇన్చార్జిలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎన్.బి.కె.ఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ దువ్వూరు. బాలకృష్ణారెడ్డి అంతిక్రియలు...,



కోట జూలై 4 (శ్రీ చక్ర): ఎన్.బి.కె.ఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ దువ్వూరు.బాలకృష్ణారెడ్డి గురువారం రాత్రి 11గం.లకుమృతిచెందారు.వారిభౌతికదేహానికివైఎస్ఆర్సీపీ ఇంటెలెక్చువల్స్ ఫోరం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.సుబ్రహ్మణ్యం రెడ్డి నివాళులు అర్పించి ఆ కుటుంబానికి సంతాపం తెలియజేశారు. అదేవిదంగా ఎన్.బి.కె.ఆర్ కళాశాలలో సుమారు 4 దశాబ్దాలు అధ్యాపకునిగా, ప్రిన్సిపాల్ గా సేవలందించారని సంస్థకు మంచి పేరు తెచ్చారని తెలుపుతూ ఆయన మృదుస్వభావి,మితభాషి, విధినిర్వహ ణలో నిబద్ధత,నిజాయితీ, క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని వైసిపి ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. అంతేకాకుండా ఎంతో మంది విద్యార్థులకు మంచి భవిష్యత్తుని ఇచ్చి ఉన్నత స్థానంలో ఉండాలని పరితపించిన వ్యక్తి ఈ లోకాన్ని విడిచి పెట్టడం చాలా బాధాకరం,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తూ.వారి అంతిమక్రియలు శనివారం ఉదయం హైదరాబాదులోని తన నివాసంలో శనివారం 3.00గం.లకు జరుగుతుందన్నారు.వివరాల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9440151952.

## శ్రీ మావుళ్ళమ్మ ఆలయ పరిసర ప్రాంతాల్లో ఆక్రమాలను వెంటనే తొలగించాలి

### భక్తులకు అన్న ప్రసాదాలను స్వీకరించడానికి అవకాశం లేకుండా ఉంది భవ్య భీమవరం పేరిట చేపట్టిన వివిధ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



భీమవరంజూలై4( శ్రీ చక్ర)భవ్య భీమవరం పేరిట చేపట్టిన వివిధ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను జిల్లా కలెక్టర్ చదలవాడనాగరాణి ఆదేశించారుశుక్రవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భవ్య భీమవరం ప్రాజెక్టుల పురోగతిపై భీమవరం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి మరియు ఆర్డీవో, మున్సిపల్ అధికారులతో సమావేశమై సమీక్షించారు. రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం చుట్టుపక్కల ఆధ్యాత్మికతతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటుకు మున్సిపల్ అధికారులు కృషిచేయాలన్నారు. నిబంధనలను అతిక్రమించి ఉన్న ఆక్రమణదారులకు వెంటనే నోటీసులు జారీ చేసి, తొలగింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. సుందర పట్టణంగా రూపుదిద్దేందుకు చేస్తున్న కృషిలో ఆక్రమణలు అడ్డంకి కాకూడదన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించడానికి అవకాశం లేకుండా ఉందని, ఇటువంటి పరిస్థితిని వెంటనే చక్కదిద్దాలన్నారు. ప్రతిఒక్క భక్తుడుఇబ్బందులేని విధంగాదర్శనం చేసుకోవడం తో పాటు,ఒక ఆధ్యాత్మిక ప్రాంతానికి వచ్చిన అనుభూతి కలగాలని సూచించారు. భీమవరంలో స్విమ్మింగ్ పూల్ అవసరం ఎంతైనా ఉన్నదని, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు స్విమ్మింగ్ పోటీలకు కూడా ఉపయోగంగా ఉంటుందన్నారు. ఇప్పటికే చేపట్టిన పాత బస్టాండ్ మోడ్రన్ బస్ స్టాప్పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.కాస్మో క్లబ్ దగ్గరలో వంశీకృష్ణ నగర్,ఏఎస్ ఆర్ నగర్, ఆదర్శన గర్, ఆదిత్యకళావేదిక,మారుతీ నగర్ పార్కుల పనుల పురోగతి, ఆర్ యు బి పక్కనఖాళీస్థలంలోచేపట్టిన పనుల పై సమీక్షించారు. ఎడ్వర్డ్ ట్యాంక్ చిల్డ్రన్ బోట్ అరేంజ్మెంట్స్ కు టెండర్స్ పిలవడం జరిగిందని తెలిపారు. మోక్షదాం, గునుపూడి స్మశాన వాటికల పనులపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డిఓ మరియు భీమవరం మున్సిపాలిటీ స్పెషలిటీ ఆఫీసర్ కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే రామచంద్ర రెడ్డి, సహాయ కమిషనర్ ఏ.రాంబాబు, జిల్లా టూరిజం అధికారి ఏ వి అప్పారావు, మున్సిపల్ ఇంజనీర్ పీ.త్రినాధ రావు, తదితరులు పాల్గొన్నారు.




# సింధూర్ సైనికుల సేవలు ప్రశంసనీయం : డాక్టర్ చప్పిడి



రామచంద్రపురం, జూలై 4 (శ్రీచక్ర) ఆపరేషన్ సింధూర్ సైనికుల సేవలు ప్రశంసనీయమని దేశ రక్షణకు పాటుపడే సైనికులకు మనం మనకు ఆహారాన్ని అందించే రైతులకు ఎప్పుడూ మనం విధేయులుగా ఉండాలని హెల్త్ అవేర్ సంస్థ అధ్యక్షులు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు అనకాపల్లి జిల్లా నాతవరం మండలం రాజుపేట అగ్రహారం గ్రామానికి చెందిన అంకంనీడి గంగరాజు పుత్రుడు దొరబాబు ఈమధ్య జరిగిన సింధూర్ ఆపరేషన్లు కీలకమైన పాత్రను పోషించినందుకు గాను ఆయన స్వగ్రామానికి వచ్చి మమ్మల్ని కలిసిన సందర్భంగా ఆయనకు చిరు సత్కారం చేసారు . ఈకార్యక్రమంలో దొరబాబుసతీమణి,నాగమణి శ్యామల అనూష సరళ భవాని తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వంగవీటి మోహన్ రంగా పుట్టినరోజు వేడుకలు

### రామచంద్రపురం లో కాపురం సంఘం ఆధ్వర్యంలో వేడుకలు గత స్మృతులను గుర్తుకు తెచ్చుకున్న కాపు నేతలు



రామచంద్రపురం, జూలై 4 (శ్రీచక్ర)బెజవాడ బెబ్బులి దివంగత కాపు నేత వంగవీటి మోహనరంగా 78వ పుట్టినరోజు వేడుకలు రామచంద్రపురం పట్టణంలో కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ మేరకు శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామచంద్రపురం నియోజవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ,రామచంద్రపురం పట్టణా కాపు సంఘం అధ్యక్షులు.తోగరు బ్రహ్మాజీరావు, రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి, గాధంశెట్టి శ్రీధర్ ,పట్టణ కాపు సంఘం నాయకులు,మరియు ఇతర కమ్యూనిటీ నాయకులు,పట్టణ ప్రముఖులు,కాపుసంఘం పెద్దలు, పాల్గొని రంగాలకు నివాళులు అర్పించిచారు. ఈ సందర్భంగా పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిరంతరం ప్రజల శ్రేయస్సే పరమావధిగా పనిచేసిన వ్యక్తిగా పలువురు కాపు నేతలు కొనియాడారు. సూర్యునిలా వెలిగిన మీ ఖ్యాతి రంగ అస్తమించే నేటికే 30 ఏళ్లు గడిచినా బెజవాడ రాజకీయాల్లో మీ పేరు లేకుండా జరగవని వంగవీటి మోహన్ రంగి నికీర్తిస్తూ నాడు ఆయన చనిపోయిన తీరు నేడు ఆయన లేని లోటుని పలువురు కాపు నేతలు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## చట్టపరిధిలో నియమ నిబంధనలను పాటించని స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి.గీతాబాయి.



భీమవరం జూలై 4( శ్రీ చక్ర)శుక్రవారం భీమవరం పట్టణంలోని మెడ్ క్వెస్ట్ స్కానింగ్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జి గీతాబాయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆ స్కాన్ సెంటర్లో పి.సి. పి.ఎన్.డి.టి చట్టం పరిధిలో నిర్వహించవలసిన నియమ నిబంధనలను పరిశీలించడం జరిగినది. దీనిలో భాగంగా స్కానింగ్ మిషను మరియు రిజిస్ట్రేషన్ కాల పరిమితి, అదేవిధంగా ఫారం-ఎఫ్ నిర్వహణ, ఐ.ఇ.సి గోడ పత్రికల ప్రదర్శన తదితర అంశాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టపరిధిలో నియమ నిబంధనలను పాటించని స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సోమందేపల్లి కేజీబీవీ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్?.

### 20 మంది విద్యార్థులకు అస్వస్థత

శ్రీ సత్యసాయి , శ్రీ సత్య సాయి జిల్లా సోమందేపల్లి మండలం పాపిరెడ్డి పల్లి లో ఉన్న కేజీవీబీ హాస్టల్ నందు ఈరోజు ఉదయం ఫుడ్ పాయిజన్ తో 20 మంది విద్యార్థినిలు అస్వస్థత గురయ్యారు, రాత్రి ఎప్పటిలాగానే సాంబార్ అన్నం, మజ్జిగతో భోజనం చేశామని ఉదయం నుండి విద్యార్థులకు కడుపునొప్పి విరోచనాలు జ్వరాలు రావడంతో హాస్టల్ వార్డెన్ కు తెలియజేశామని విద్యార్థులు అన్నారు.

# పెర్రాజు పంతులు కళాశాలలో అల్లూరి జయంతి సదస్సు.







రామచంద్రపురం, జూలై 4 (శ్రీచక్ర)శ్రీ కృతివేంటి పెర్రాజు పంతులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు శుక్రవారం అల్లూరి సీతారామాజు జయంతి సదస్సు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా. ఎన్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సదస్సులో అధ్యక్షులు డా.ఎ న్.వి .రమణ అల్లూరి సీతారామారాజు మన్యం ప్రజల కోసం చేసిన పోరాటాలు కోసం ,జాతీయతా భావాలు కోసం అవగాహన కలిగించారు. దేశం కోసం చేసిన పోరాటాలు విద్యార్థులుకు తెలియజేశారు. ఈయన మన రామచంద్రపురం పాఠశాలో చదువుకోవడం చాలా గొప్ప విషయంగా ఉందని,వారిని ఆదర్శంగా తీసుకోవాలని హిస్టరీ అధ్యాపకులు పి. భరిల్లు వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది అందరూ పాల్గొనారు.

## జన్ సురక్ష ఇన్సూరెన్స్ పై అవగాహన కార్యక్రమంసున్నా ఖాతాలపై ప్రజల్లో చైతన్యం అవసరం: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ మీనా.




వరదయ్యపాలెం,జూలై 04(శ్రీచక్ర):తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం, ఇందిరా నగర్ పంచాయతీ పరిధిలోని పద్మావతిపురం కమ్యూనిటీ భవనంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో జన్ సురక్ష ఇన్సూరెన్స్ పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మీనా మాట్లాడుతూ,జన్ సురక్ష బీమా,అటల్ పెన్షన్ యోజన, మరియు ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా, (పీఎంఎస్బివై, పీఎం జెబివై, పీఎం ఏపివై )వంటి పథకాలు సామాన్య ప్రజలకు ఆర్థిక రక్షణ కలిగించడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకొచ్చినవని వివరించారు. గ్రామీణ ప్రజలు ఈ పథకాల సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు ఆర్థిక భద్రత ఏర్పరచుకోవాలని సూచించారు.సున్నా బ్యాంకు ఖాతాల ద్వారా ఈ పథకాలకు సులభంగా నమోదు చేసుకోవచ్చని, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ భవిష్యత్ కోసం ఈ బీమా పథకాలను తప్పనిసరిగా ఎంచుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది పవన్,గోపి,క్యాషియర్ సింధూర,మధుసూదన్అహమద్ వలి చిన్న పాండూర్ సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్,తేజ క్యాషియర్,సతీష్,పద్మావతిపురం పలువురు గ్రామస్తులు,మహిళా సంఘాల సభ్యులు,యువత పాల్గొన్నారు.

## నిధులు దుర్వినియోగం కాకుండా, అభివృద్ధిపై దృష్టి పెడదాం

### సీఎం,డిప్యూటీ సీఎం వేగాన్ని అందిపుచుకొని అధికారులు పని చేయాలి: సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం.




సత్యవేడు,జూలై 04(శ్రీచక్ర):రాష్ట్ర అభివృద్ధి పథంలో ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో, నిధుల సరైన వినియోగం మరియు సమర్థవంతమైన పాలనపై అధికారులు దృష్టి పెట్టాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు.సీఎం, డిప్యూటీ సీఎం వేగాన్ని అందిపుచ్చుకుంటూఅధికారులుతమపనితీరులోప్రగతినిచూపించాలనిఆయన సూచించారు. సమావేశంలో పాల్గొన్న పీడీ శ్రీనివాస్ మాట్లాడుతూ,ప్రతి అధికారి తన బాధ్యతను మనసు పెట్టి నిర్వర్తిస్తే అనుకున్న అభివృద్ధి లక్ష్యాలను సాధించగలమన్నారు. ప్రజల అవసరాలు గుర్తించి, సమయపాలనతో ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని ఏడు మండలాలకు చెందిన పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు,డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మవారికి తొలి బోనం సమర్పణ

సికింద్రాబాద్,ఉజ్జయిని మహంకాళి అమ్మవారి కి మొదటి బోనాన్ని అత్తిలి కుటుంబం నుండి సమర్పించారు.. అమ్మవారి బోనాల జాతరను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం మొదటి బోనం అత్తిలి కుటుంబం నుండి సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది.. అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాంగోపాల్ పేట్ నుండి ఆలయం వరకు తొలి బోనంను జోగిని శ్యామల తీసుకొచ్చారు.. సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బోనంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు... డబ్బు సందేళ్ల మధ్య బోనం సమర్పణ కొనసాగింది.. జోగిని శ్యామల బోనంతో అమ్మవారిని స్మరించుకుంటూ నృత్యాలు చేస్తూ భక్తి పరవశంతో ఆలయానికి చేరుకున్నారు.

# అల్లూరి స్ఫూర్తిదాయక జీవితం అందరికీ ఆదర్శంవారి స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలి

అల్లూరి స్ఫూర్తితో యువత దేశాభివృద్ధికి పాటుపడాలి..
ఘనంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి మహోత్సవం
రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ
శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజ్
జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.
భీమవరం శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు.







భీమవరం: జూలై 04, శ్రీ చక్రమన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిదాయక జీవితం అందరికి ఆదర్శమని, వారి త్యాగాలను తప్పక స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ అన్నారు.శుక్రవారం భీమవరం అల్లూరి స్మృతి వనం 30 అడుగుల కాంస్య విగ్రహం వద్ద, అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం వద్ద మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు 128వ జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీ అల్లూరి సీతారామరాజు సేవాసమితి అధ్యక్షులు గాదిరాజు సుబ్బరాజు, ఇతర సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజ్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు. మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ మాట్లాడుతూస్వాతంత్రోద్యమ సమయంలో జరిగినటువంటి అనేక పోరాటాలకు సంబంధించి స్మరించుకునే వారిలో అల్లూరి మొదటి వరుసలో ఉంటారన్నారు. ఒక మహనీయుడు అది మన ప్రాంతానికి చెందిన ప్రపంచ ఖ్యాతిని గడిచినటువంటి అల్లూరి సీతారామరాజు యొక్క ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుకునే సభలో మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నారు. అమృత కాల్ అనేటటువంటి భారత ప్రభుత్వ నిర్ణయంలో అభివృద్ధి చెందుతున్న దేశం నుంచి అభివృద్ధి చెందే దేశంగా పరిణామ ప్రక్రియలో భాగంగా భారతదేశము యొక్క చరిత్రను కూడా ప్రపంచానికి పరిచయం చేసేటటువంటి సందర్భంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాల్లో ఒక నిర్ణయం సమాజానికి తెలియనటువంటి అనేకమంది స్వాతంత్ర సమరయోధుల యొక్క చరిత్రను సమాజంతో పాటు ప్రపంచానికి పరిచయం చేసేటటువంటి సందర్భంలో అల్లూరి సీతారామరాజు యొక్క విగ్రహ ఆవిష్కరణ ప్రధాని నరేంద్ర మోడీ చేతులమీదుగా ఇటీవల మన భీమవరంలో ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. దీనికి ప్రధాన కారణం చరిత్రలో అనేకమంది స్వాతంత్ర సమరయోధుల యొక్క వాస్తవ చరిత్ర చాలా మందికి తెలియనటువంటి పరిస్థితి అన్నారు. సంవత్సరాల క్రితమే సమాజానికి దూరంగా ఉన్నటువంటి భౌగోళిక వివక్షతకు గురైనటువంటి కోయ, చెంచు, బిల్లు వంటి జాతులుయొక్క సంస్కరణతో పాటు, వారిని సమాజం వైపు మళ్లించేటటువంటి యోచన చేశాడంటే అతను యొక్క ఆలోచన ఎంత గొప్పదో అని కొనియాడారు. చాలా కాలం తర్వాత 1999 అటల్ బిహారి వాజ్ పేయి ప్రధానమంత్రి అయిన తర్వాత ఫస్ట్ టైం షెడ్యూల్ ట్రైబ్స్ కి ఒక మినిస్ట్రీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భీమవరంలో ప్రధాని నరేంద్ర మోడీ విగ్రహావిష్కరణ ద్వారా ప్రపంచ స్థాయిలో ఆరోజు భారతదేశంలో మరొక గొప్ప నాయకుడుని పరిచయం చేసిన పరిస్థితిని కలిగిందన్నారు.శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజ్ మాట్లాడుతూ అల్లూరి మనందరికి ఒక ఆదర్శంగా ఉండటం, అలాగే ఆయన యొక్క భావాన్ని మన ప్రాంతంలో ఉన్నటువంటి అనేక మంది క్షత్రియులు కలిగి ఉండడంతో ఈ సమాజానికి సేవ చేయాలనే ఆలోచన అందరికీ ఉందన్నారు. ముఖ్యంగా భీమవరం అభివృద్ధిలో, ఈ జిల్లా అభివృద్ధిలో క్షత్రియుల యొక్క పాత్ర మరి చాలా ముఖ్యమైనదన్నారు. కొంతమంది మనుషులు ఈ సమాజంలో పుట్టి మరణించినప్పటికీ కూడా బతికి ఉంటారని దానికి అల్లూరి సీతారామరాజు నిదర్శనం అన్నారు. ఇటువంటి మహానుభావుల ఆదర్శాలను మన సమాజం, మరి ముఖ్యంగా యువత స్ఫూర్తి పొందాలన్నారు. అల్లూరి ట్రైబల్స్ కోసం పనిచేశారని, ఆయా వర్గాల కోసం సమితి ఆ యొక్క పిల్లల చదువు కోసం ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితం ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. 1897 జూలై 4న జన్మించిన అల్లూరి, కేవలం 27 ఏళ్ళ వయసులోనే చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొని వీర మరణం పొందిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. మన్యం ప్రాంతంలోని గిరిజనుల బాధలను దగ్గరగా గమనించి, తెల్లదొరల దమన రాజకీయానికి వ్యతిరేకంగా గళమెత్తిన అల్లూరి సీతారామ రాజు, ప్రజల్లో చైతన్యం నింపి, వారికి ధైర్యసాహసాలను కలిగించి పోరాట మార్గాలు నేర్పించారన్నారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అన్నారు. వీరు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అని తెలిపారు. ఆయన త్యాగం భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోయిందన్నారు. ధ్యానం, దైవభక్తి, ధైర్యసాహసాల సమ్మేళనమైన అల్లూరి జీవితచరిత్ర యువతకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని, ఆయన ఆశయాలు, చూపిన మార్గం నేటి తరాలందరికీ మార్గదర్శకంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.భీమవరం శాసనసభ్యులు మరియు పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ విప్లవ జ్యోతి అల్లూరి పోరాటపటిమ ఎన్నటికీ మరువలేనిదన్నారు. పిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని, వారి పోరాట పటిమతో బ్రిటిష్ వారిని గడగడలాడించారన్నారు. ధైర్య సాహసాలు, దేశభక్తితో వారి ప్రాణాలను తృణప్రాయంగా ఇచ్చారన్నారు. కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, తదితరులు అల్లూరి స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని కొనియాడారు.అంతకుముందు శ్రీ అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి రాజ్యసభ సభ్యులు, శాసనమండలి చైర్మన్, కలెక్టర్, భీమవరం శాసనసభ్యులు, ఎస్పీ, కాపు కార్పొరేషన్ చైర్మన్, జాయింట్ కలెక్టర్, సమితి అధ్యక్షులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది.అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి. డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, భీమవరం ఆర్టీవో కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి, తహసిల్దార్ రవి రాంబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, అల్లూరి సీతారామరాజు సేవాసమితి అధ్యక్షులు గాదిరాజు సుబ్బరాజు, ఉపాధ్యక్షులు ఉద్దరాజు వేణుగోపాల్ రాజు, ఝాన్సీ, కార్యదర్శి సిహెచ్ సుబ్రహ్మణ్యం రాజు, సభ్యులు వేగేశ్న రమణ రాజు, చిక్కూరి భీమరాజు, ఎమ్ ఎస్ ఎన్ రాజు, సంఘ సేవకులు చెరుకూరి రంగసాయి, కంతేటి వెంకటరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాఠశాలల విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీ నూతన అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి"కి అభినందనలు తెలిపిన వాకా.విజయ భాస్కర్ రెడ్డి...,

### కోట మండలం తెలుగు పార్టీ నూతన అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి కి ఘన సన్మానం



కోట జూలై 4 (శ్రీ చక్ర) తిరుపతి జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి వాకా.విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు,పూలమాలలు వేసి ఘనంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు బూత్ ఇన్చార్జులు, భూతికానులు చల్లా.శ్రీనివాసులు,కోట శ్రీనివాసులు, మూవీలైగుంత వేంకటేశ్వరాలు,సురేంద్ర రెడ్డి,కాకి కోటేశ్వర,చల్లా రమణయ్ సాయి రెడ్డి,మురళి రెడ్డి.ఇటీవల కోట మండలం తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడు ఎన్నికైన పలగాటి భాస్కర్ రెడ్డి నీ.శుక్రవారం ఆయన స్వగృహంలో కలిసి గజమాల,శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది,పెద్దలు, సౌమ్యులు,టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీకి విశిష్ట సేవలందించిన పలగాటి భాస్కర్ రెడ్డికి, కోట మండలం అధ్యక్ష పదవి రావడం చాలా ఆనందంగా ఉందని వాకా.విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు.పలగాటి భాస్కర్ రెడ్డి టిడిపి ఆవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతూ కోట మండలం తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులు" పలగాటి భాస్కర్ రెడ్డి" కి వాకావిజయభాస్కర్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న నారాయణ స్కూల్ అధినేత నారాయణరెడ్డి

కడప (బ్రహ్మంగారిమఠం) తాళ్లపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడిన శివానందరెడ్డికి 50 వేలు ఆర్థిక సాయం నారాయణ స్కూల్ కరస్పాండెంట్ కొట్టే.నారాయణరెడ్డిఅందజేసి తన గొప్ప తనాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే గురువారం రాత్రి వేంపల్లి మండలం తాళ్లపల్లి సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని బాసం గంగరాజు మృతి చెందగా బైక్ పై ఉన్న మరో వ్యక్తి శివానందరెడ్డి కి తీవ్ర గాయాలు కావడంతో కడపలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న వేఃపల్లెలో ఉన్న నారాయణ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ కరస్పాండెంట్ నారాయణరెడ్డి మంచి మనసుతో స్పందించి శివానందరెడ్డి తల్లి రవణమ్మ ను పిలిపించి తన కుమారుని వైద్యం ఖర్చులకు గాను తనవంతుగా 50 వేల రూపాయలు నగదును ఆమెకు అందించారు. అలాగే అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు గురు సుబ్బమ్మ 10000 రూ, సంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయురాలు మరో 30 వేలు జమ చేసి శివానందరెడ్డి తల్లికి సుమారుగా లక్ష రూపాయల వరకు అందజేశారు. గతంలో శివానందరెడ్డి నారాయణ పాఠశాలలో పి ఈ టి మాస్టర్ గా పనిచేశారని ఆయన అందించిన సేవలను గుర్తించి త్వరగా కోలుకోవాలని కరస్పాండెంట్ నారాయణరెడ్డి మరియు కోటిరెడ్డి, అధ్యాపక సిబ్బంది ఆకాంక్షించారు. వేంపల్లి లో ఉన్న నారాయణ పాఠశాల యాజమాన్యంతో పాటు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయ స్పందించి ఈ విధంగా ఆర్థిక సహాయాన్ని అందజేయడం పట్ల పట్టణంలోని పలువురు ప్రజలు మేధావులు వారిని వారి సిబ్బందిని అభినందిస్తున్నారు.

## అర్హులైన ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతి కల్పించాలి



సత్యవేడు,జూలై 04(శ్రీచక్ర):అర్హులైన ఆర్టీసీ ఉద్యోగులందరికీ పదోన్నతులు కల్పించాలని తిరుపతి జిల్లా సత్యవేడు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ డిపో సెక్రటరీ మధుబాబు కోరారు.శుక్రవారం ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక ఆర్టీసీ గ్యారేజ్ వద్ద పలువురు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి మధుబాబు మాట్లాడుతూ పదోన్నతులకు సంబంధించి ముఖ్యమంత్రి వద్ద పెండింగ్లో ఉన్న ఫైల్కు క్లియరెన్స్ ఇచ్చి అర్హులైన ఉద్యోగులు 3000 మందికి న్యాయం చేయాలన్నారు.పైగా అన్ని స్థాయిల్లోనూ ఉద్యోగుల కొరత ఉన్న నేపథ్యంలో కొత్తగా నియామకాలు చేపట్టాలని ఆయన కోరారు.జిల్లా సహాయ కార్యదర్శి మహేశ్వర మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి చెల్లించవలసిన డిఎ పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. 12వ పిఆర్సికి సంబంధించి వెంటనే కమిషన్ వెసి ఐఆర్ ప్రకటించాల న్నారు.మహిళలు ఉచిత బస్సు పథకం విజయవంతంగా కొనసాగాలంటే కొత్తగా 2500 బస్సులు కొనుగోలు చేసి అందుకు తగ్గట్టు సిబ్బంది కొరతను తీర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు మనోహర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య,ఉన్నత సలహాదారి వెంకటయ్య,గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు శుక్రనస్వామి,రాజా,కోశాధికారి కార్తీక్,డిపో నాయకులు గోవర్ధన్,శేఖర్,శేఖర్,వెంకటయ్య,.శ్రీనివాసులు,శంకర్, సరిత పాల్గొన్నారు.




# చిన్ననాటి స్టయిల్‌లో బ్యాటింగ్ చేశా: శుభమన్ గిల్

బర్మింగ్‌హామ్: టీమిండియా కెప్టెన్ శుభమన్ గిల్ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో డబుల్ సెంచరీ చేసిన విషయం తెలిసిందే. అతను 387 బంతుల్లో 269 రన్స్ చేశాడు. అయితే చిన్నప్పుడు ఎలా బ్యాటింగ్ చేశానో, ఆ తరహాలోనే ఆడేందుకు ప్రయత్నించినట్లు అతను చెప్పాడు. టెక్నిక్‌పై ఏమైనా ఫోకస్ పెట్టారా అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. ఐపీఎల్ ముగిసిన తర్వాత.. ఈ సిరీస్ ప్రారంభానికి ముందు, దీనిపై చాలా వర్క్ చేసినట్లు గిల్ తెలిపాడు. బాడీ మూమెంట్‌పై ప్రధానంగా వర్క్ చేశానని, బ్యాటింగ్ బాగానే సాగుతుందని అనుకున్నానని, టెస్టుల్లో 30, 40 రన్స్ ఈజీగా చేస్తున్నాని, కానీ కీలక సమయంలో ఏకాగ్రత మిస్ అవుతున్నాని అర్థమైందని, కొన్ని సార్లు ఎక్కువ ఫోకస్ చేస్తే కూడా నష్టం జరిగే అవకాశం ఉందని గ్రహించానని, అందుకే బేసిక్ ఆటకు ప్రాధాన్యం ఇచ్చానని, చిన్నప్పుడు ఆడిన స్టయిల్‌లో ఆడానని, లాంగ్ ఇన్నింగ్స్‌పై దృష్టి పెట్టకుండా, బ్యాటింగ్‌ను ఎంజాయ్ చేసినట్లు చెప్పాడు.గతంలో ఇంగ్లండ్ పిచ్‌లపై ఇండియన్ బ్యాటర్ సునీల్ గవాస్కర్ అత్యధికంగా 221 రన్స్ చేశాడు. 1979లో అతను ఓవల్ మైదానంలో ఆ రికార్డు క్రియేట్ చేశాడు. అయితే ఇంగ్లండ్ గడ్డపై అత్యధిక రన్స్ చేసిన బ్యాటర్‌గా ఇప్పుడు గిల్ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. కొన్ని సందర్భాల్లో ఈజీగా పరగులు రాబట్టలేని పక్షంలో.. బ్యాటింగ్‌ను ఎంజాయ్ చేయడం ఇబ్బందిగా మారుతుందని, రన్స్ కోసం ఎక్కువగా ఫోకస్ చేయాల్సి వస్తుందని, ఎక్కువగా ఫోకస్ పెట్టడం వల్ల బ్యాటింగ్ ఎంజాయ్ చేయలేకపోయానని గిల్ తెలిపాడు. మొదటి రోజు లంచ్ ముందు బ్యాటింగ్ చేయడానికి వెళ్లినప్పుడు, టీ విరామ సమయంలో తాను 40 రన్స్ వరకు స్కోర్ చేశానని, ఫ్రీగా రన్స్ స్కోర్ చేయలేకపోతున్న విషయాన్ని కోచ్ గంభీర్‌కు చెప్పానని తెలిపాడు. ఫస్ట్ టెస్టు మ్యాచ్‌లో ఈజీగా రన్స్ స్కోర్ చేశానని, కానీ ఈసారి బ్యాటింగ్ టఫ్‌గా ఉన్నా.. తన వికెట్‌ను వదలుకోవద్దు అన్న ఆలోచనలో ఉన్నానని, ఎందుకంటే టేయిలెండర్లు వరుసగా వికెట్లు చేజార్చుకునే అవకాశం ఉందని, ఆ ఛాన్స్ ఇవ్వకూడదన్న ఉద్దేశంతో బర్మింగ్‌హామ్‌లో బ్యాటింగ్ చేసినట్లు గిల్ తెలిపాడు.



# "నా సమయం ముగిసింది"- రవీంద్ర జడేజా..!!

టెస్ట్ క్రికెట్‌లో భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. రోహిత్ శర్మ కెప్టెన్సీ నుంచి తప్పుకున్న తర్వాత జడేజా పేరు కెప్టెన్సీ, వైస్-కెప్టెన్సీ రేసులో పెద్దగా వినిపించలేదు. యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌కు టీమిండియా టెస్ట్ సారథ్య బాధ్యతలు దక్కాయి. జడేజా కూడా తనకు టీమిండియా కెప్టెన్సీ బాధ్యతలు చెపట్టే అవకాశాలు లేవని అంగీకరించాడు.దాంతో సీనియర్ ఆటగాడిగా జట్టులో కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో జడేజా అద్భుత ప్రదర్శన కనబర్చాడు. 137 బంతుల్లో 89 పరుగులు చేసి తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి 6వ వికెట్‌కు 203 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. దాంతో ఈ మ్యాచ్‌లో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు భారీ స్కోర్ చేసింది.రెండో రోజు ఆట అనంతరం జడేజా మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా టీమిండియా కెప్టెన్సీ చేయాలనే కోరిక ఉందా? అని విలేకరులు ప్రశ్నించగా.. 'ఆ అవకాశం ఇప్పుడు లేదు'అని జడేజా నవ్వుతూ బదులిచ్చాడు.కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌పై జడేజా ప్రశంసల జల్లు కురిపించాడు. 'నిజాయితీగా చెప్పాలంటే.. శుభ్‌మన్ గిల్ ఆత్మవిశ్వాసం అద్భుతం. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు అతను అసలు కెప్టెన్‌గా కనిపించలేదు. అదనపు బాధ్యతలను సమర్థవంతంగా మోస్తున్నాడు. ఈ రోజు దురదృష్టవశాత్తు ఔటయ్యాడు తప్పా.. ఈ ఇన్నింగ్స్‌లో అతను ఔట్ అవుతాడని నాకు అనిపించలేదు. చాలా బాగా ఆడాడు. మేము బ్యాటింగ్ చేసేటప్పుడు భాగస్వామ్యాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలనేదానిపై చర్చించుకున్నాం.'అని జడేజా చెప్పుకొచ్చాడు.గిల్‌తో కలిసి జడేజా 203 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో భారత్ భారీ స్కోరు వైపు దూసుకెళ్లింది. అయితే, జోష్ టంగ్ వేసిన షార్ట్-పిచ్ బంతిని పుల్ చేయబోయి జడేజా ఔటయ్యాడు. ఆ తర్వాత గిల్ (269) వాషింగ్టన్ సుందర్ (42)తో కలిసి 144 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి భారత్ 587 పరుగులు చేసింది.అనంతరం బ్యాటింగ్ చేపట్టిన ఇంగ్లండ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 20 ఓవర్లలో 3 వికెట్లకు 77 పరుగులు చేసింది. భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్ ఓ వికెట్ పడగొట్టాడు. భారత బౌలర్ల ధాటికి ఇంగ్లండ్.. తమ బజ్‌బాల్ గేమ్‌ను పక్కన పెట్టి జిడ్డు బ్యాటింగ్‌తో అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్ ఆడింది. బెన్ డకెట్ (0), ఆలీ పోప్ (0), జాక్ క్రాలీ (19) విఫలమవ్వగా.. హ్యారీ బ్రూక్(30 బ్యాటింగ్), జోరూట్(18 బ్యాటింగ్) ఆచితూచి ఆడి ఇంగ్లండ్‌ను ఆదుకున్నారుఇంగ్లండ్ గడ్డపై గెలవాలంటే.. టీమిండియా అతన్ని ఆడించాలి: మైకేల్ క్లార్క్ఇంగ్లండ్ గడ్డపై గెలవాలంటే.. టీమిండియా అతన్ని ఆడించాలి: మైకేల్ క్లార్క్మూడో రోజు ప్రణాళిక గురించి జడేజా మాట్లాడుతూ, "మేము ఎక్కువగా ఆలోచించడం లేదు. మూడో రోజు ఆటలో లంచ్ బ్రేక్ సమయానికి 2-3 వికెట్లు తీయాలి. అలా చేస్తే, మేము కచ్చితంగా ఆటలో ముందుంటాము. పెద్ద భాగస్వామ్యాలు నమోదైనా.. ఆటను తేలికగా తీసుకోము. ఈ రోజు ఉత్సాహంగా ఆడాము. అదే జోరును కొనసాగించే ప్రయత్నం చేస్తాం. అనుకూల ఫలితం వస్తుందని ఆశిస్తున్నాం.'అని జడేజా చెప్పుకొచ్చాడు.



# శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీపై రవిశాస్త్రి సంచలన కామెంట్స్..!!

భారత మాజీ కోచ్ రవిశాస్త్రి, శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా జట్టు ఫలితాలు ఎలా ఉన్నప్పటికీ అతడిని కొనసాగించాలని సూచించారు. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో ఇంగ్లండ్ టెస్టులో గిల్ రికార్డు బద్దలు కొట్టిన ప్రదర్శన చేసిన తర్వాత రవిశాస్త్రి ఈ వ్యాఖ్యలు చేశారు. 25 ఏళ్ల గిల్ ఇంగ్లండ్ బౌలర్లపై విరుచుకుపడి 387 బంతుల్లో 30 ఫోర్లు, మూడు సిక్సర్లతో 269 పరుగులు చేశాడు. ఈ క్రమంలో పలు రికార్డులను కూడా బద్దలు కొట్టాడు. కెప్టెన్లలో ఒక ఇన్నింగ్స్‌లో 250+ పరుగులు చేసిన తొలి భారతీయుడిగా నిలిచాడు. అంతేకాకుండా ఇంగ్లండ్‌లో టెస్టుల్లో అత్యధిక వ్యక్తిగత పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచి, 1979లో సునీల్ గవాస్కర్ చేసిన 221 పరుగుల రికార్డును బద్దలు కొట్టాడు.ఆట ముగిసిన తర్వాత రవిశాస్త్రి స్కై స్పోర్ట్స్‌తో మాట్లాడారు. భారత జట్టుకు ఇది శుభసూచకం అన్న రవిశాస్త్రి, సెలెక్టర్లు అతడిని కెప్టెన్‌గా ఎంపిక చేయడం సరైన నిర్ణయమని అభిప్రాయపడ్డారు. , అతడిని మూడు సంవత్సరాల వరకు ఏమీ అనొద్దని చెప్పిన శాస్త్రి... ఓవర్సీస్ ట్రిప్‌ల నుంచి నేర్చుకోనివ్వాలని అన్నారు. గిల్ తప్పకుండా మెరుగుపడతాడని, మొదటి రోజు నుంచే అతడు ఛాంపియన్ కెప్టెన్ అవుతాడని ఆశించకూడదని రవిశాస్త్రి చెప్పుకొచ్చాడు. అతడికి సమయం ఇవ్వాలని కోరిన శాస్త్రి.. అతడు ఒత్తిడిని తట్టుకుంటాడా లేదా అనేదే ప్రశ్నగా మిగిలిందన్నారు. దానికి రెండు సెంచరీలతో సమాధానం చెప్పాడు అని అన్నారు.అంతేకాదు ఒక రోజున్నర బ్యాటింగ్ చేస్తే, అందులో నాలుగు తప్పుడు షాట్లు కూడా లేవని చెప్పిన రవిశాస్త్రి జట్టు 0-1తో వెనుకబడిన సమయంలో కెప్టెన్‌గా ఒత్తిడిని తట్టుకున్నాడని



ప్రశంసలు కురిపించారు. మొదటి టెస్టు మ్యాచ్‌లో చేసిన తప్పు నుంచి ఏమి నేర్చుకున్నాడో అది తనకు నచ్చిందన్నారు. నిలకడగా ఆడుతున్న సమయంలో అవుటైన విధానంతో, ఆ తర్వాత టావ్ ఆర్డర్ కుప్పకూలిందని రవిశాస్త్రి పేర్కొన్నారు."కాబట్టి, ఈ రోజు ఉదయం బ్యాటింగ్ చేయడానికి వస్తున్నప్పుడు అది అతని మనస్సులో మెదిలి ఉండవచ్చు. నిన్న 114 వద్ద నాటౌట్‌గా ఉన్నాడు. ఈరోజు మాత్రం కచ్చితంగా భారీ స్కోరు చేయాలని అనుకున్నాడు. చేసి చూపించాడు'' అని ఈ మాజీ భారత కోచ్ అభిప్రాయపడ్డారు.గిల్ 269 పరుగులతో టెస్టుల్లో అత్యధిక స్కోరు చేసిన భారత కెప్టెన్‌గా నిలిచాడు. కెప్టెన్లలో డబుల్ సెంచరీ చేసిన తొలి ఆసియా కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు.ఇంగ్లండ్ గడ్డపై గెలవాలంటే.. టీమిండియా అతన్ని ఆడించాలిమాజీ ఇంగ్లండ్ కెప్టెన్ నాజర్ హుస్సేన్ ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో శుభ్‌మన్ గిల్ ఆడిన ఇన్నింగ్స్‌ను కొనియాడారు. గిల్ తన కెరీర్‌లో ఏడవ టెస్టు సెంచరీని, ఇంగ్లండ్‌పై నాల్గవ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. లీడ్స్‌లో జరిగిన సిరీస్ ఓపెనర్‌లో 147 పరుగులు చేసిన తర్వాత, టెస్ట్ కెప్టెన్‌గా తన మొదటి రెండు మ్యాచ్‌లలోనే బ్యాక్ టు బ్యాక్ సెంచరీలు సాధించాడు.హుస్సేన్ మాట్లాడుతూ "అతడు ఆడిన షాట్లలో ఎటువంటి తప్పులు లేవు. క్రీజులో ఎక్కడా ఇబ్బంది పడలేదు. స్లిప్ ద్వారా క్యాచ్ అవుట్ అయ్యే ప్రమాదం కూడా లేదు. కష్టమైన పరుగులు చేయడు. ఇది అద్భుతమైన డబుల్ సెంచరీ. బహుశా అతడు ట్రిపుల్ సెంచరీ చేయలేకపోయాననే అసంతృప్తిలో ఉన్నాడేమో. సెహవాగ్ అత్యధిక స్కోరును అధిగమించాలని అనుకున్నాడేమో" అని అన్నారు.కెప్టెన్ గిల్ రాణించడంతో రెండో టెస్టులో భారత్ ఆధిపత్యం చెలాయించింది. తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు చేసి, ఇంగ్లండ్‌ను రెండో రోజు ఆట ముగిసే సమయానికి 77/3కు పరిమితం చేసింది.

# ఇంగ్లండ్‌కు సిరాజ్ స్ట్రోక్? వందలోపే సగం వికెట్లు డౌన్



ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో భారీ స్కోర్ కొట్టిన భారత జట్టు మ్యాచ్‌పై పట్టుబిగిస్తోంది. తొలి రెండు రోజులు బ్యాటర్లు రాణించగా.. బౌలర్లు బంతితో విజృంభిస్తున్నారు. రెండో రోజు ఆఖరి సెషన్లో మూడు వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్ మూడోరోజు తొలి సెషన్‌లో మరింత కష్టాల్లో పడింది. సిరాజ్ ఒకే ఓవర్లో డేంజరస్ జో రూట్(22), బెన్ స్టోక్స్(0)లను ఔట్ చేసి ఆతిథ్య జట్టును గట్టి దెబ్బ కొట్టాడు.సిరాజ్ ధాటికి 84 కే ఐదు వికెట్లు పడిన వేళ.. హ్యారీ బ్రూక్(56 నాటౌట్), వికెట్ కీపర్ జేమీ స్మిత్(27 నాటౌట్)లు సమయోచితంగా ఆడుతున్నారు. ఆరో వికెట్‌కు వీళ్లు ఇప్పటికే 50 ప్లస్ భాగస్వామ్యం నెలకొల్పారు. దాంతో, ఇంగ్లండ్ స్కోర్ 130 దాటింది. అయినా ఇంకా 450 పరుగులు వెనకబడే ఉంది.

# ప్రపంచ పోలీస్ క్రీడల్లో టీటీడీ సెక్యూరిటీ,విజిలెన్స్ అధికారులకు బంగారు, కాంస్య పతకాలు



తిరుమల : అమెరికాలోని బర్మింగ్‌హామ్ నగరంలో జరిగిన ప్రపంచ పోలీస్ , ఫైర్ గేమ్స్ 2025 పోటీల్లో టీటీడీ సెక్యూరిటీ విజిలెన్స్ విభాగానికి చెందిన ఇద్దరు అధికారులు క్రీడా ప్రతిభను ప్రదర్శించి అద్భుత విజయాలు సాధించారు. 45 సంవత్సరాల పైబడిన విభాగం సింగిల్స్ టెన్నిస్ పోటీలో టీటీడీ విజీవో ఎ.సురేంద్ర స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, 55 సంవత్సరాల పైబడిన విభాగం సింగిల్స్ టెన్నిస్ పోటీలో వీజీవో ఎస్టీవీ రామ్ కుమార్ కాంస్య పతకాన్ని సాధించారు.ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ ఈవో జె.శ్యామలరావు విజేతలను అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా 80 దేశాల పోలీస్, ఫైర్ విభాగాల నుంచి 9వేల మంది అథ్లెట్లు పాల్గొన్న పోటీల్లో టీటీడీ అధికారుల విజయాలు దేశానికే గర్వకారణమని చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఅదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవో వీ.వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రవీంద్ర జడేజా ఆ పని చేశాడు..చర్యలు తీసుకోనున్న బిసిసిఐ?



హైదరాబాద్: టీమిండియా జట్టుతో పాటు కలిసి ప్రయాణించాలన్న నిబంధనను ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఉల్లంఘించారు. ఇంగ్లాండ్‌తో జరుగుత్ను రెండో టెస్టు రెండో రోజు టీమ్‌తో కాకుండా విడిగా జడేజా మైదానానికి వచ్చాడు. ఇప్పటివరకు బిసిసిఐ అతడిపై చర్యలు తీసుకోలేదు. జట్టు కంటే ముందే గ్రౌండ్‌కు వచ్చి బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. తన బ్యాటింగ్ ప్రదర్శనతో పాటు కెప్టెన్సీ అంశంపై జడేజా స్పందించారు.భారత్-ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న రెండో టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు చేసి ఆలౌటైన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్(269) డబుల్ సెంచరీ చేయగా రవీంద్ర జడేజా(89), యశస్వి జైస్వాల్(87), వాషింగ్టన్ సుందర్(42) పరుగులు చేసి పర్వాలేదనిపించారు. ప్రస్తుతం ఇంగ్లాండ్ జట్టు తొలి ఇన్నింగ్స్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 20 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 77 పరుగులు చేసింది. భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ రెండు వికెట్లు తీయగా సిరాజ్ ఒక వికెట్ తీశాడు.

# బజ్‌బాల్ కాదు.. జిడ్డు బ్యాటింగే

ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్‌లో టీమిండియా పట్టు బిగించింది. ముందుగా బ్యాటింగ్‌లో భారీ స్కోర్ నమోదు చేసిన టీమిండియా.. అనంతరం అద్భుతమైన బౌలింగ్‌తో ఇంగ్లండ్ టాప్-3 బ్యాటర్లను పెవిలియన్ చేర్చింది. క్రీజులోకి వచ్చిన హ్యారీ బ్రూక్(30 బ్యాటింగ్), జో రూట్(18 బ్యాటింగ్) ఆచితూచి ఆడటంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 20 ఓవర్లలో 3 వికెట్లకు 77 పరుగులు చేసింది. భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్ ఓ వికెట్ పడగొట్టాడు. భారత బౌలర్ల ధాటికి ఇంగ్లండ్.. తమ బజ్‌బాల్ గేమ్‌ను పక్కన పెట్టి జిడ్డు బ్యాటింగ్‌తో అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్ ఆడింది.అంతకుముందు 310/5 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన టీమిండియా తొలి ఇన్నింగ్స్ 587 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. శుభ్‌మన్ గిల్(387 బంతుల్లో 30 ఫోర్లు, 3 సిక్స్‌లతో 269) రికార్డ్ డబుల్ సెంచరీతో చెలరేగగా.. రవీంద్ర జడేజా(137 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 89), యశస్వి జైస్వాల్(107 బంతుల్లో 13 ఫోర్లతో 87) తృటిలో శతకాలు చేజార్చుకున్నారు. వాషింగ్టన్ సుందర్(103 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 42) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్(3/167) మూడు వికెట్లు తీయగా.. క్రిస్ వోక్స్(2/81), జోష్ టంగ్(2/119) రెండేసి వికెట్లు పడగొట్టారు. బ్రైడన్ కార్స్, బెన్ స్టోక్స్, జో రూట్ చెరో వికెట్ తీసారు.



# చర్మ సమస్యలతో జాగ్రత్త!

స్కూళ్లకు, కాలేజీలకు వెళ్లే పిల్లల్లో చర్మ సమస్యలు.. ముఖ్యంగా గజ్జి, తామర తరచుగా కనబడుతుంటాయి. దీనికి ప్రధాన కారణం వ్యక్తిగత పరిశుభ్రత లోపించటం. ప్రస్తుతం హాస్టళ్లలో ఉండటం.. లేదంటే నలుగురైదుగురు కలిసి అద్దెగదుల్లో ఉండటం ఎక్కువైంది. తెలిసో తెలియకో చాలామంది ఒకరి వస్తువులు (సబ్బుల వంటివి) మరొకరు వాడుకుంటుంటారు. ఒకరి దుస్తులు మరొకరు వేసుకుంటుంటారు. దీంతో ఎవరికైనా గజ్జి, తామర వంటి సమస్యలుంటే ఇతరులకూ వ్యాపిస్తాయి. అమ్మాయిల్లో పేల సమస్య కూడా ఎక్కువే. కాబట్టి జాగ్రత్తగా ఉండటం అవసరం.గజ్జి దీని బారినపడ్డవారిలో చేతి వేళ్ల మధ్య, గజ్జల్లో, తొడల్లో, జననాంగ భాగాల్లో సన్నటి కురుపులు బయలుదేరతాయి. ఇది దురదతో తీవ్రంగా వేధిస్తుంది. రాత్రిపూట దురద మరింత ఎక్కువగా ఉండటం దీని ప్రత్యేకత. గజ్జితో బాధపడేవారికి పర్‌మెత్రిన్ లోషన్ బాగా ఉపయోగపడుతుంది. దీన్ని ఒళ్లంతా రాసుకోవాలి. శరీరంలో ఒక్క చోట గజ్జి ఉన్నా కూడా మెడ నుంచి కాళ్ల వరకు అంతటా రాసుకోవాలి. దీన్ని 12 గంటల సేపు అలాగే ఉంచుకొని.. తర్వాత శుభ్రంగా స్నానం చేయాలి. అలాగే ఆరోజు వేసుకున్న దుస్తులన్నింటినీ గంటసేపు వేడి నీటిలో నానబెట్టి ఉతుక్కోవాలి. పర్‌మెత్రిన్ పూత మందు ఒంటికి రాసుకున్నా పైకేమీ కనబడదు, వాసన కూడా రాదు. కాబట్టి బయటి వాళ్లకు తెలిసే అవకాశమేమీ లేదు. కొందరికి దురద తగ్గటానికి యాంటీహిస్టమిన్ మందులు అవసరపడొచ్చు. ఒకవేళ కురుపులు చీము పట్టి ఇన్‌ఫెక్షన్ తలెత్తితే యాంటీబయోటిక్స్ కూడా వాడాల్సి ఉంటుంది. నివారణ హాస్టళ్లలో ఉండే అమ్మాయిల తలలో పేలు పడటం తరచుగా చూసేదే. ఇవి దువ్వెనలు, తువ్వాళ్ల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంటాయి. పేలకు పర్‌మత్రిన్ లోషన్ బాగా ఉపయోగపడుతుంది. దీన్ని తల పొడిగా ఉన్నప్పుడే రాసుకోవాలి. వెంట్రుకల కుదుళ్ల వరకూ అంటుకునేలా మందు రాసుకొని.. తలకు గుడ్డ చుట్టుకోవాలి. గంటసేపు అలాగే ఉంచి.. తర్వాత మామూలు షాంపూతో తలస్నానం చేయాలి. వెంట్రుకలు తడిగా ఉన్నప్పుడే పేల దువ్వెనతో తల దువ్వుకోవాలి. ఇది చాలా కీలకం. దీంతో పేల గుడ్లు పడిపోతాయి. లేకపోతే గుడ్లు అలాగే ఉండి మళ్లీ మళ్లీ పేలు వచ్చే అవకాశముంది. ఇలా పదిహేను రోజులకు ఒకసారి చొప్పున రెండు సార్లు మందు రాసుకుంటే సరిపోతుంది. కొందరికి పేలతో తలలో పుండ్లు పడొచ్చు. అలాంటివాళ్లు యాంటీబయోటిక్ మందులు వాడాల్సి ఉంటుంది. తామర దీనికి మూలం ఫంగస్ ఇన్‌ఫెక్షన్. ఇది గజ్జల్లో, తొడల మీద రెండు వైపులా అర్ధచంద్రాకారంలో విస్తరించి తామరాకు మాదిరిగా కనబడుతుంటుంది. ఒకరి దుస్తులు ఒకరు వాడుకోవటం, దుస్తులు కలిపి ఉతకటం, కలిపి ఆరేయటం ద్వారా ఇది వ్యాపిస్తుంది. ఫంగస్ బీజకణాలు దుస్తుల్లో చాలాకాలం అలాగే ఉండిపోతాయి. దుస్తులను వేడి నీటితో ఉతికితేనే ఇవి చనిపోతాయి. మనం చాలావరకు దుస్తులను చన్నీళ్లతోనే ఉతుకుతుంటాం. అందువల్ల తామరతో బాధపడేవారు వేసుకునే దుస్తులను మరొకరు వేసుకుంటే ఇతరులకూ వ్యాపిస్తుంది. దీని బారినపడ్డవారికి క్లోట్రిమజాల్, మైకోనజాల్, కీటోకొనజాల్ పూతమందులతో మంచి ఉపశమనం లభిస్తుంది. వీటిని తామర ఉన్నచోట రోజుకు రెండు సార్ల చొప్పున మూడు నెలల పాటు రాసుకోవాలి. చాలామంది ఒకట్రెండు రోజులు వాడి చర్మం నున్నగా అవగానే మానేస్తుంటారు. ఇది తప్పు. కంటికి కనబడనంత మాత్రాన తామర పూర్తిగా తగ్గినట్టు కాదు. ఫంగస్ క్రిములు చర్మం పొలుసుల్లో చాలాకాలం జీవించి ఉంటాయి. కనీసం మూడు నెలలు పూత మందులు వాడితేనే సమస్య పూర్తిగా నయమవుతుంది. కొందరికి గోళ్లకు, వెంట్రుకలు కూడా తామర వ్యాపిస్తుంటుంది. అలాంటప్పుడు గ్రీజోఫల్విన్, టెర్బినఫిన్, ఇట్రకోనజోల్ వంటి మాత్రలూ వేసుకోవాల్సి ఉంటుంది.

# పెరుగన్నింటికీ మంచిది



ఎన్ని కూరలు వేసుకొని అన్నం తిన్నా చివరలో పెరుగన్నం తినకపోతే భోజనం చేసినట్లే అనిపించదు. అంతగా మన దైనందిన ఆహారంలో భాగంగా మారిన పెరుగు గురించిన కొన్ని విశేషాలు... అన్నంలో కలిపి తిన్నా, పెరుగు మాత్రమే తిన్నా... కచ్చితంగా రోజుకి రెండుసార్లు పెరుగు తినాల్సిందే అంటున్నారు పోషకాహార నిపుణులు. అయితే బరువు తగ్గాలనో, నిద్ర వస్తుందనో చాలామంది మానేస్తుంటారు. కానీ రోజూ పెరుగు తినేవాళ్లకి బీపీ వచ్చే అవకాశం తక్కువంటారు నిపుణులు. అంతేకాదు పెరుగు బాగా తినడం వల్లే ఎక్కువకాలం ఆరోగ్యంగా జీవిస్తారనే వాదనా లేకపోలేదు. పెరుగులో లాక్టో బాసిల్లస్, స్ట్రెప్టోకాకస్ వంటి భిన్న జాతులకు చెందిన ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా ఉంటాయి. పాలతో పోలిస్తే పెరుగులోని క్యాల్షియం ఒంటికి పట్టి డి-విటమిన్ తయారీకి తోడ్పడుతుంది. అందుకే ఆస్టియోపొరోసిస్‌తో బాధపడేవాళ్లకి పెరుగు ఎంతో మేలు. ఎసిడిటీతో బాధపడేవాళ్లకి పాలకన్నా పెరుగే మంచిది. బి12 ఎర్ర రక్తకణాల ఉత్పత్తిని, నాడీవ్యవస్థ పనితీరుని ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా పిల్లలకూ వృద్ధులకూ ఇది ఎంతో మంచిది. పెరుగు త్వరగా అరిగిపోతుంది. మలబద్ధకం, డయేరియా, పేగు క్యాన్సర్, మొలలు వంటి వ్యాధులు రాకుండా కాపాడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అందుకే పెరుగు, తేనె మిశ్రమాన్ని ఒకప్పుడు మంచి ఆహారంగా తీసుకునేవారు. పెరుగులో విటమిన్-ఎ, ఇ, సి, బి2, బి6, బి12 విటమిన్లూ, క్యాల్షియం, సోడియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఐరన్, జింక్, అయొడిన్ వంటి ఖనిజాలూ, లాక్టోజ్ చక్కెరలూ, కొవ్వు ఆమ్లాలూ ఇలా ఎన్నో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.

# అజీర్తికి కొత్తిమీరతో పరిష్కారం



కొత్తమీరతో కూరలకు మంచి రుచి వస్తుంది. అంతేకాదు, కొత్తిమీరను అలాగే నేరుగా కూరగా చేసుకున్నా లేదా పచ్చడిగా చేసుకుని తిన్నా బాగుంటుంది. ఇంకా ఏఏ ప్రయోజనాలు ఉన్నాయంటే .. అజీర్తిని నివారించడంలో కొత్తిమీర చక్కగా పనిచేస్తుంది. కొత్తిమీర జ్యూస్‌ను ఉదయాన్నే పరగడుపునే తాగితే జీర్ణ సమస్యలైన గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం తగ్గుతాయి. కొత్తిమీర జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల శరీరం శుభ్రమవుతుంది. శరీరంలో ఉండే విష, వ్యర్థ పదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. జ్వరం వచ్చిన వారు కొత్తిమీర జ్యూస్ తాగితే ఫలితం ఉంటుంది. కొత్తిమీరలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు అన్నిరకాల జ్వరాలను తగ్గిస్తాయి. జీర్ణకోశంలో గ్యాస్ ఉత్పత్తి కానివ్వదు. సులభంగా మూత్ర విసర్జన జరిగేట్టు చేసి, కిడ్నీల ఆరోగ్యానికి కొత్తిమీర దోహదపడుతుంది. కొత్తిమీర జ్యూస్ తీసుకోవడం వల్ల విటమిన్ ఎ, బి1, బి2, సి లభిస్తాయి. ఐరన్ లోపంతో బాధపడుతున్న వారు కొత్తిమీర జ్యూస్‌ను తాగితే ఫలితం ఉంటుంది. కొత్తిమీర టీ తాగితే రక్తంలో కొలెస్ట్రాల్, లిపిడ్ లెవల్స్ తగ్గుతాయి. యువతులలో హార్మోన్లు సరిగ్గా పనిచేస్తాయి.

# అర్థం చేసుకుంటేనే ఆనందం




ఆమె పేరు శ్రావణ్య. అతని పేరు శరత్. శరత్‌కు ఒక చెల్లెలు. మొదటి నుండి ఉత్తమ విద్యార్థి. ఆ ప్రతిభే అతనికి మంచి పేరుగల కంపెనీలో ఉన్నతోద్యోగం వచ్చేలా చేసింది. శ్రావణ్యకు ఒక అక్క. శ్రావణ్య చిన్నమ్మాయి కావడంతో ఆమె మీద అమ్మమ్మ, అమ్మ, అక్క ప్రభావం ఎక్కువ. ఆమె ఏదంటే అది జరిగిపోయేది. అలా చిన్నప్పటి నుండి అలవాటైన శ్రావణ్య పెద్దయినా పోలేదు. తన ధోరణి పెళ్లయ్యాక కొనసాగాలని అనుకుంది. కానీ అక్కడ భర్త, అతని కుటుంబం వాళ్ల అభిప్రాయాలు చెప్పి, జరగాలనేటప్పటికీ శ్రావణ్య సహించకపోయేది. ఈ పరిస్థితి మొదటిలోనే అనుభవంలోకి వచ్చి, ఉక్కిరిబిక్కిరి అయ్యింది. పెళ్లయిన కొత్తలోనే వీరు చెప్పేది వారికి నచ్చేది కాదు.. వారు చెప్పేది వీరికి నచ్చేదికాదు. పెళ్లికి ముందు అనుకున్న బంగారం, డబ్బు విషయంలో ఇరువైపులా ఇచ్చిపుచ్చుకోవడంలో జాప్యం జరిగింది. దీనికి కారణాలు పెళ్లయ్యేలోపు జరిగిన ప్రహసనాలే. అవి పెళ్లికూతురు చీర రేటు దగ్గర నుండి ఆడపడుచుకు ఇస్తాననే లాంఛనాలు వరకూ ఉన్నాయి. ఆ తర్వాత జరిగినవి కూడా చిన్న చిన్న విషయాలే.. శ్రావణ్య అత్తగారు 'గిన్నెలు తోమడానికి లిక్విడ్ వాడటమూ తెలియదా?' అంటే.. 'నేను సబ్బే వాడతా'నంటూ శ్రావణ్య సమాధానం. 'ఇల్లంతా శుభ్రంగా ఉంచుకోకపోతే ఎలా?' అన్న అత్తగారికి.. 'నాకు వీలైనప్పుడు చేసుకుంటా!' అన్న సమాధానం.. ఇలా చిన్న చిన్న విషయాల్లోనే ఎక్కువగా గొడవలు అయ్యాయి. అలాగే ఆచార వ్యవహారాల విషయంలోనూ భేదాభిప్రాయాలు వచ్చాయి. శ్రావణి పక్కా సాంప్రదాయబద్ధంగా ఆచరించాలని చూస్తుంటే.. అత్తగారు అలాంటివేమీ ఆచరించక్కర్లేదనడం వారి మధ్య విభేదాలకు దారి తీసింది. శ్రావణికి అత్తగారి మీద ఒక రకమైన వ్యతిరేక భావన పెరుగుతూ వచ్చింది. శ్రావణి, శరత్ వీళ్లందరికీ దూరంగా మరో రాష్ట్రంలో కొత్త కాపురం పెట్టాలనుకున్నారు. ఆ సమయంలో కూడా శ్రావణి ముహూర్తం చూస్తే, అలాంటివేమీ లేదంటూ శరత్ పొయ్యి వెలిగించడం శ్రావణికి ఆక్షేపణగా అనిపించింది. ఆ తర్వాత ఇంటికొచ్చిన అత్తను, ఆడపడుచును వాళ్ల బట్టలు వాళ్లనే ఉతుక్కోమనడం, కూర నచ్చకపోతే వాళ్లనే వండుకోమనడం.. దానికి బాధ కలిగి, తల్లి, చెల్లి వెళ్లిపోవడం శరత్‌కు బాధ కలిగించింది. శ్రావణి ధోరణిని శరత్ జీర్ణించుకోలేక కోపోద్రిక్తుడవ్వడం మొదలైంది.. ఈ క్రమంలో ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడబోతే, శరత్ అడ్డుకున్నాడు. అప్పటికి శ్రావణి గర్భవతి కూడా అయ్యింది. ఈ క్రమంలో ఆమె పుట్టింట్లో కొన్నిరోజులు ఉంటే మంచిదని అక్కడికి పంపాడు శరత్. కానీ వీళ్ల మధ్య దూరం రానురానూ పెరిగిపోయింది. ఏ విషయం మాట్లాడుకున్నా చివరకు డబ్బు, బంగారం, లాంఛనాలు ముందుకొచ్చేవి. అదే సందర్భంలో శ్రావణి ఆసుపత్రికి బావ బైక్ మీద వెళ్లడం సురక్షితం కాదనీ, ఇలాంటి సందర్భాల్లో ఆటోలో, తల్లిని వెంట తీసికెళ్లమని చెప్పాడు. 'నేను మా బావ బండిమీదే వెళతాను. నాకు బండిమీదే కంఫర్ట్' అంటూ సమాధానమిచ్చింది శ్రావణి. ఈ మొండితనం కొనసాగుతూనే ఉంది. కానీ శ్రావణి తను అనుకున్న పద్ధతుల్లోనే వ్యవహరిస్తుండేది. ఈ క్రమంలోనే పాప పుట్టింది. అప్పుడూ శరత్‌తో శ్రావణి, ఆమె కుటుంబం వ్యవహరించిన తీరు సహేతుకంగా లేదు. ఈ పరిస్థితుల్లో పాపను కనీసం వాట్సప్‌లో కూడా చూపించని పరిస్థితి వచ్చింది. దీంతో శరత్ 'ఐద్వా అదాలత్'కు వచ్చాడు. బాధ్యుల లేఖతో శ్రావణి తల్లిదండ్రులతో వచ్చింది. శ్రావణి: వాళ్లకు ఆడపడుచు కట్నం ఇవ్వలేదని కోపం. మా అత్తగారి జోక్యం ఎక్కువగా ఉంది. నేను సాంప్రదాయాలు పాటిస్తాను. అసలు అతను అంతా వాళ్లమ్మ చెప్పినట్లే చేస్తాడు. అలాంటి వాళ్లతో ఎలా ఉండగలను? శ్రావణి తల్లి పెళ్లయ్యిన దగ్గర నుండి జరిగినవి లిస్టు రాసుకుని తీసుకొచ్చింది. అందులో అన్నీ పెళ్లి తంతులో జరిగే చిన్న చిన్న పొరపచ్చాలే. బాధ్యులు ఏమన్నారంటే.. శ్రావణి మీద ఆమె కుటుంబంలోని వ్యక్తుల ప్రభావం బాగా ఉంది. ఆమె స్వంతగా ఒక నిర్ణయం తీసుకొనేలోపే వాళ్లమ్మగారు ఏమి చేయాలో చెప్తారు. అలాగే అత్తగారు అంటే ఒక విలన్ అనే అభిప్రాయం ఏర్పర్చుకుని, వ్యతిరేకతను వ్యక్తం చేస్తోంది. రెండు కుటుంబాలు రెండు వేర్వేరు నేపథ్యాల్లో ఉంటారు. కుటుంబ వ్యవహారాలు, వ్యక్తుల అభిప్రాయాల ప్రభావాల్లో పెరుగుతారు. వాటి నుండి వెంటనే విడగొట్టుకుని మనకు అనుకూలంగా ఉండాలని ఏ ఒక్కరు అనుకున్నా అది సరికాదు. ఒకరినొకరు అర్థం చేసుకోవడం, ఒకరివైపు నుండి ఒకరు ఆలోచించడం ప్రయత్నించాలి. అలాకాకుండా నేను, నా కుటుంబం, నా వాళ్లు, నేను అనుకున్నదే జరగాలి. నా వాళ్లే ముఖ్యం అనే ధోరణి భార్యాభర్తల్లో ఏ ఒక్కరికి కలిగినా విభేదాలకే తావిస్తాయి. అలాగే ఉన్నత విద్య అభ్యసించినా అది కెరీరిజంగానే ఉంటుంది తప్ప, తమ మధ్య సంబంధ బాంధవ్యాలను పెంపొందించుకునేందుకు ఏమాత్రం తోడ్పడటం లేదు. విచక్షణగా ఆలోచించలేక పోవడమూ ఒక బలహీనతగా నేటి బంధాల్లో వ్యక్తమవుతుంది. దీనివల్లే బంధాలు బీటలు వారడానికి దారితీస్తుంది. శరత్ తప్పు ఒప్పు తెలుస్తున్నా దాన్ని విడమరిచి, నొప్పించక ఒప్పించలేని పరిస్థితి. ఒక్కోసారి అతనూ తన కుటుంబసభ్యుల ప్రభావాలకులోనై నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఈ డబ్బు, లాంఛనాలు, సాంప్రదాయాలు పక్కనపెట్టేసి ఒకరి గురించి ఒకరు ఆలోచించండి.. ఒకర్నొకరు ప్రేమించుకోండి.. గౌరవించుకోండి. రెండు కుటుంబాల పట్ల బాధ్యతతో వ్యవహరించండి. కుటుంబాలు లేకుండా వ్యక్తులుగా మీ ఇద్దరూ లేరు. అదే సమయంలో నిర్ణయాలు తీసుకునే క్రమంలో ఎవరి ప్రభావాలకూ లోనుకావొద్దు. సొంతగా తార్కికంగా ఆలోచించడం నేర్చుకోవాలి. కుటుంబానికి సంబంధించి ఇద్దరూ కలిసి నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఇవ్వాలి. ఒకర్నొకరు ఒప్పించుకునేలా నిర్ణయాలు ఉండాలేగానీ, ఏ ఒక్కరూ ఒకరిపై పెత్తనం చేయడం సరికాదు. రెండు మూడు కౌన్సెలింగ్‌లు తర్వాత పాపతో శ్రావణి అత్తగారింటికి వెళ్లింది. అక్కడ నుండి వచ్చాక భర్త దగ్గరకు వెళ్లింది శ్రావణి. వేరే రాష్ట్రంలో ఉండటం వల్ల వారం వారం ఫోనులు చేస్తున్నారు. మధ్య మధ్యలో చిన్న చిన్న అభిప్రాయభేదాలు, శ్రావణి కుటుంబసభ్యుల అతిజోక్యం వచ్చినప్పుడు ఇద్దరికీ కౌన్సెలింగ్ చేసి, ఎవరిది తప్పో బాధ్యులు వివరిస్తున్నారు. ప్రస్తుతం ఇద్దరూ బాగున్నారు.

# బొమ్మలతో సందేశం

సుభాసిస్ నియోగి పేరు వింటే బొమ్మలకు ప్రాణం వస్తుంది. ఎందుకంటారా...?! ఎలాంటి సామాజికాంశమైన సున్నితంగా బొమ్మలాటతో చెప్పించగల నేర్పరి అతను. బొమ్మలాట అనగానే ఎప్పటి నుంచో సాంప్రదాయంగా వస్తున్న ఆటే కానీ నియోగి చేతుల్లో అవి ఉన్నతంగా రూపాంతరం చెందుతాయి. ఈ మధ్యనే అతను 35 అడుగుల పొడవున్న పెద్ద డ్రాగన్ బొమ్మను తయారుచేశాడు. దీనితో ఛత్తీస్‌ఘడ్‌లో భారతీయ ఆహారభద్రతా, ప్రమాణాల ప్రాధికార సంస్థ ద్వారా నిర్వహించిన స్వస్థ భారత్ యాత్రలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. దీన్ని పట్టుకోవడానికి ఏకంగా ఏడుగురు వాలంటీర్లు కావాల్సి వచ్చారంటే ఊహించండి నియోగి బొమ్మలతో ఎలాంటి ప్రయోగాలు చేస్తాడో! దీన్ని ఉపయోగించి ఆరోగ్యకరమైన ఆహారం అవసరం ఎలాంటిదో ప్రజలకు తెలియజేస్తున్నాడు. ఈ బొమ్మ చేసిందీ పర్యావరణానికి హాని కల్గించే వస్తువులతో మాత్రం కాదండోరు! వెదురుతో చేసిన బుట్టలు ఉపయోగించి, ఇంత పెద్ద డ్రాగన్‌ను రూపొందించాడు నియోగి. బొమ్మలంటే ఆషామాషీ కాదు ఈ బొమ్మల్ని చేయడానికి చాలా శ్రమతో పాటు భౌతికశాస్త్రం, గణితం కూడా అవసరమవుతుంది. 8-10 అడుగుల బొమ్మను గాలి వీస్తున్న నది పక్కనే ఉంచి, 450 మంది చూసే విధంగా నిలబెట్టాలంటే అంత సులువేమీ కాదు. పాటు దాని భద్రత కూడా అంతే ముఖ్యం. ఇంత శ్రమ చేయబట్టే నియోగి ఉత్తమ ప్రదర్శనలు ఇస్తున్నాడు. ఛత్తీస్‌ఘడ్‌లోని పిఎన్‌ఎ-ది పప్పెట్ థియేటర్‌కు నియోగి అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్నాడు. ఇతను పెద్దపెద్ద బొమ్మలను తయారుచేయడంలో ప్రావీణ్యం సాధించాడు. వేదికలను రూపొందించడంలోనూ ప్రత్యేకత ఉంది తనకు. ఇప్పటికే దేశవ్యాప్తంగా ఎన్ని ప్రదర్శనలో ఇచ్చి ఔరా! అనిపించుకున్నాడు. సామాజికాంశాలే ప్రత్యేకం నియోగి ఇచ్చే ప్రదర్శనల్లో ప్రముఖంగా సామాజికాంశాలు ముడిపడి ఉంటాయి. పర్యావరణ పరిరక్షణ, నగరాల్లో స్త్రీల భద్రత, కట్నం వేధింపులు, మహిళలపై అకృత్యాలు, క్యాన్సర్ అవగాహన మొదలైన అంశాలతో ఇప్పటికి కొన్ని ప్రదర్శనలు చేశారు. వీటికోసం వివిధ రకాల బొమ్మలను పెద్దవిగా రూపొందిస్తూ ప్రేక్షకుల్ని ఆకర్షిస్తాడు.


# ఈజీ ఫ్రూట్‌ప్యాక్స్



పండ్లు ఆరోగ్యాన్నివ్వడమే కాదు... అందాన్ని పెంచడంలోనూ తోడ్పడుతాయి. అందుకే ఈ ఫేస్‌ప్యాక్స్... అరటి పండును తీసుకుని మెత్తటి గుజ్జుగా నలుపుకోవాలి. అందులోకి మూడు చుక్కల తేనె కలుపుకుని ముఖానికి మాస్క్ వేసుకుంటే మంచిది. ఇరవై నిమిషాలయ్యాక ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తే ముఖం మీదున్న జిడ్డు, ధూళి కణాలు తొలగిపోతాయి. మొటిమలు కూడా రావు. కేవలం టమోటోతో మాత్రమే ముఖానికి మాస్క్ వేసుకుంటే చాలు. ఇందులోకి ఎలాంటి అదనపు పదార్థాలు కలపాల్సిన పనిలేదు. టమోటోతో ముఖానికి మసాజ్ చేసుకుంటున్నప్పుడు అందులోని విత్తనాలు బ్రెష్‌లా పనిచేస్తాయి. బాగా మగ్గిన నల్లద్రాక్ష పండ్లను గుజ్జుగా చేసుకుని.. అందులోని విత్తనాలను పక్కన పడేయాలి. ఆ గుజ్జును ముఖానికి వేసుకోవాలి. అరగంట వరకు అలాగే ఉంటే.. తడి ఆరిపోతుంది. ఆ తరువాత శుభ్రం చేసుకోవచ్చు. బొప్పాయి గుజ్జుతోను ఇదే పనిచేయవచ్చు. అయితే మరీ పచ్చిది వాడకండి. అలాగని మాగిన పండు కూడా వాడొద్దు. మధ్యస్తంగా ఉండే బొప్పాయిలోని లోపలి గుజ్జు ముఖానికి రాసుకోండి .పదిహేను నిమిషాల తరువాత శుభ్రం చేసుకుంటే చక్కటి ఫలితం లభిస్తుంది. నారింజపండ్ల పల్ప్‌ను ఇలాగే ముఖానికి వేసుకోవచ్చు. ఇందులోని విటమిన్ సి ముఖాన్ని మరింత కాంతివంతం చేస్తుంది.

# అనుబంధాలను కాదంటే అధోగతి పాలు

సుమతికి ముగ్గురు అక్కలు. అందరికన్నా చిన్నది కావడంతో తండ్రికి ఆమె అంటే ఇష్టం. ముగ్గురు ఆడపిల్లలే అయినందున చిన్నబిడ్డకు ఇల్లరికం చేసుకోవాలనుకున్నాడు. బయటి సంబంధాలని కాదని అక్క కొడుకు సుమన్‌కు ఇచ్చి చేశాడు. సుమతిది తెలిసీ తెలియని వయసు. ఇంట్లో అందరూ చెప్పారని పెండ్లి చేసుకుంది. సుమన్ పెండ్లి అయిన కొన్నిరోజుల వరకు బాగానే ఉన్నాడు. అప్పటికే తాగుడు అలవాటున్న అతను పెండ్లి తర్వాత తన అలవాటు మానలేక పోయాడు. ఇల్లు, ఇల్లాలు, పిల్లలు ఏవీ అతని వ్యసనాన్ని ఆపలేకపోయాయి. ఇల్లరికం రమ్మని కాళ్లమీద పడితే.. 'నీకంటూ సంపాదన లేకున్నా ఇల్లు ఎలాగో ఒకలా నెట్టుకు వస్తున్నాను. నీవు ఇలా తాగితే ఎలా బతికేది? ఆరోగ్యం పాడైతే అప్పులు చేసి వైద్యం చేయించుకునే స్థితి లేదు. పిల్లల ముఖం చూసి అయినా తాగుడు మాను' అని ఎన్నోసార్లు చెప్పింది సుమతి. దాంతో రెచ్చిపోయిన సుమన్ 'నీవెంత? నీ బతుకెంత? నీ అయ్య ఇల్లరికం రమ్మని కాళ్లమీద పడితే సరే అని నిన్ను చేసుకుని జీవితాంతం బందీగా మారాను' అంటూ సుమతిని ఇష్టానుసారంగా కొట్టాడు. పిల్లలను కాలితో తన్నాడు. అడ్డు వచ్చిన ఆమె అమ్మనాన్నలను, తన తల్లిదండ్రులను కొట్టాడు. ఇది వాళ్లింటో ప్రతిరోజు జరిగే తంతుగా మారింది. ఇంకెప్పుడు తాగను.. సుమతి ఎంతో కష్టపడుతూ పిల్లలిద్దరినీ బడికి పంపిస్తుంది. ఒకరోజు పెద్దబిడ్డ 'నాన్నా! మందు తాగితే, చచ్చిపోతారంట. మా స్కూల్లో చెప్పారు. నువ్వు తాగొద్దు' అని తండ్రిని బతిమిలాడింది. 'నీ అమ్మ చెప్పిందా ఇలా చెప్పమని, రోజూ దాని బాధనే పడలేకపోతుంటే ఇప్పుడు నువ్వు చెప్పడానికి తయారయ్యావు..అంటూ పసిపిల్ల అని కూడా చూడకుండా విపరీతంగా కొట్టాడు. దాంతో ఆ అమ్మాయి భయపడిపోయింది. ఈ గొడవతో సుమతి పిల్లలిద్దర్నీ తీసుకుని తన అక్క ఇంటికి? వచ్చేసింది. కొన్నిరోజులకు సుమన్ వచ్చి 'ఇంకెప్పుడు తాగను.. ఇంటికి వచ్చేయి' అంటూ బతిమిలాడాడు. అక్కలు, బావలు నచ్చచెప్పడంతో సుమతి తిరిగి ఇంటికి వచ్చింది. అయితే 'నువ్వు మీ అత్తమామ ఇంట్లో కాకుండా వేరుగా ఇల్లు తీసుకుంటేనే వస్తాం.




# ఆ మూవీ నా కెరీర్లోనే స్పెషల్



కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ ప్రస్తుతం జన నాయగన్ అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. విజయ్ పూర్తి స్థాయి రాజకీయాల్లోకి వెళ్లే ముందు చేయబోతున్న సినిమా కావడంతో జన నాయగన్ పై అందరికీ భారీ అంచనాలున్నాయి. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాతో మంచి హిట్ అందుకుని ఆ తర్వాత రాజకీయాలపై ఫుల్ ఫోకస్ చేయాలని చూస్తున్నారు విజయ్. జన నాయగన్ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తున్నారు. గతంలో విజయ్ తో కలిసి పూజా బీస్ట్ సినిమాలో నటించగా ఇప్పుడు మరోసారి జన నాయగన్ లో నటిస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో ప్రముఖ నటి ప్రియమణి కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా జన నాయగన్ సినిమాలో భాగమవడంపై ప్రియమణి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. జన నాయగన్ సినిమాలో విజయ్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పిన ప్రియమణి, ఈ సినిమా తన కెరీర్లో చాలా స్పెషల్ మూవీ అని, జన నాయగన్ లో తన పాత్ర చాలా కొత్తగా ఉంటుందని, ఈ సినిమా నటిగా తనలోని కొత్త యాంగిల్ ను చూపిస్తుందని ఆమె రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. దీంతో ఈ సినిమాపై అంచనాలు పెరగడంతో పాటూ ఆమె చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఎంతో పవర్‌ఫుల్ కథతో మరిన్ని అద్భుతమైన పెర్ఫార్మెన్సులతో తెరకెక్కుతున్న జన నాయగన్ లో ప్రేమలు ఫేమ్ మమిత బైజు కీలక పాత్రలో నటిస్తున్నారు. రీసెంట్ గా ఈ సినిమా నుంచి ఫస్ట్ రోర్ పేరిట గ్లింప్స్ రిలీజవగా, ఆ వీడియోకు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. సంక్రాంతికి రిలీజ్ కానున్న ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, ఈ సినిమా టాలీవుడ్ మూవీ భగవంత్ కేసరికి రీమేక్ అని వార్తలు వినిపిస్తున్నాయి.




# ఆ ఫెస్టివల్ రేస్‌లోకి మెగాస్టార్ మెగాస్టార్



మెగాస్టార్ చిరంజీవి, బింబిసార ఫేమ్ వశిష్ఠ కాంబినేషన్‌లో వస్తున్న విశ్వంభర మూవీపై ఇండస్ట్రీలో ఎప్పటి నుంచో భారీ అంచనాలు ఉన్నాయి. సోషియో-ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో త్రిష హీరోయిన్‌గా నటిస్తుండగా, గ్రాఫిక్స్ విజువల్స్ పరంగా పాన్ ఇండియా లెవెల్ స్థాయిని టార్గెట్ చేస్తూ దర్శకుడు వశిష్ఠ రూపొందిస్తున్నాడు. ఇది మైథాలజీ, ఫ్యాక్షన్, డెవోషనల్, విజువల్ ఎలిమెంట్స్ అన్నీ కలిపిన ఒక గ్రాండ్ సినిమా అనిపిస్తోంది. అయితే ఈ సినిమా విడుదల తేదీపై నెలలుగా నాన్చిన సందిగ్ధతకు ఇప్పుడు క్లారిటీ వచ్చిందని ఫిలింనగర్ టాక్. ముందుగా సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేసినా.. వీఎఫ్ఎక్స్ డిలే, ఆ తర్వాత చిరు మరో సినిమా షూటింగ్ లకు వెళ్లడం వల్ల టైం కన్‌జ్యూమ్ అయింది. చివరకు ఇప్పుడు సెప్టెంబర్ 18న దసరా సందర్భంగా ఈ సినిమాను విడుదల చేయాలని నిర్ణయించారని సమాచారం. అయితే ఇదే నెల 25న పవన్ కళ్యాణ్ రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. అన్నయ్య కోసం తమ్ముడు కాస్త గ్యాప్ తీసుకునే అవకాశం లేకపోలేదు. ఇక విశ్వంభర షూటింగ్ దాదాపు పూర్తయ్యింది. కేవలం ఓ స్పెషల్ సాంగ్ మిగిలి ఉంది. ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనులు తుది దశకు చేరగా.. థియేట్రికల్ డీల్స్, ప్రమోషన్ ప్లాన్లు అన్నీ ఫిక్స్ చేస్తున్నట్టు తెలుస్తోంది. జూలైలో ఈ కొత్త రిలీజ్ డేట్ ను అధికారికంగా ప్రకటించేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. మల్టీ లాంగ్వేజ్ రిలీజ్ కోసం కూడా జాగ్రత్తగా ప్రణాళిక రూపొందిస్తున్నారట. ఈ సినిమాకు సంబంధించి డిజిటల్ హక్కులను జియో హాట్‌స్టార్ భారీ మొత్తానికి సొంతం చేసుకుంది. థియేట్రికల్ బిజినెస్ విషయంలో కూడా జ఼ఎ క్రియేషన్స్ మంచి రేట్స్ ఆశిస్తున్నట్లు సమాచారం. ఆడియో, బీజీఎం డిపార్ట్‌మెంట్‌లో మ్యూజిక్ మాస్ట్రో కీరవాణి ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే కొన్ని ట్యూన్స్ రెడీగా ఉన్నాయనీ, ట్రైలర్‌తో పాటు పాటల ప్రొమోషన్స్ కూడా త్వరలో ప్రారంభం కానున్నాయంటున్నారు. విశ్వంభరపై తొలుత వచ్చిన బజ్‌ను మళ్లీ తీసుకురావడమే ఇప్పుడు టీమ్ టార్గెట్. టీజర్‌కు నెగటివ్ రెస్పాన్స్ వచ్చినా.. మేకర్స్ ఎక్కడా తడబాటు లేకుండా తమ ప్రొడక్ట్‌పై నమ్మకంగా ఉన్నారని అంటున్నారు. ఈసారి మెగాస్టార్ మాస్ యాక్షన్ కన్నా, సోషియో మెసేజ్, గ్రాఫిక్స్ వర్షంతో డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నారట. మరి ఇప్పుడైనా అనుకున్న సమయానికి సినిమాను దించుతారో లేదో చూడాలి.

# బుల్లిరాజుతో మెగాస్టార్ కామెడీ పీక్స్‌లో!



మెగాస్టార్ చిరంజీవి 157వ చిత్రం అనీల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇది పక్కా కామెడీ ఎంటర్ టైనర్. అనీల్ మార్క్ చిత్రం. చిరంజీవి ఇలాంటి జానర్ సినిమా చేసి చాలా కాలమ వుతుంది. ఆయన కెరీర్ ఆరంభంలో ...మధ్యస్థంలో మరికొన్ని కామెడీ జానర్లో నటించారు. కాల క్రమంలో కామెడీ తగ్గించారు. కమర్శియల్ చిత్రాల్లో ఆ కామెడీ అన్నది రెండు ...మూడు సన్నివేశాలకే పరిమితం చేసారు. దీంతో చాలా కాలానికి చిరు పూర్తి స్థాయి కామెడీ చిత్రం చేయడం ఇదే. ంశ్రీబనీ ఖీవజీట - ఆ మూవీ నా కెరీర్లోనే స్పెషల్ స్టోరీ విన్నప్పుడే ఎంతో నవ్వుకుని ఎంజాయ్ చేసారు. ఇక ఆన్ సెట్స్ లో ఏ రేంజ్ లో ఆ కామెడీని ఆస్వాది స్తున్నారో? చెప్పాల్సిన పనిలేదు. ఇందులో రేవంత్ అలియాస్ బుల్లిరాజు కూడా నటిస్తోన్న సంగతి తెలిసిందే. అనీల్ బుల్లిరాజును ప్రత్యేకించి కామెడీ కోసమే తీసుకున్నాడు. 'సంక్రాంతి వస్తున్నాం' సక్సెస్ లో బుల్లి రాజు బూతు కామెడీ వర్కౌట్ అవ్వడంతోనే ఆ సినిమా 300 కోట్ల వసూళ్లను రాబట్టింది. అలాం టింది చిరంజీవితో బుల్లిరాజు కలిస్తే ఇంకే రేంజ్ లో హంగామా ఉంటుందో ? చెప్పాల్సిన పనిలేదు. చిరంజీవి గొప్ప కామెడీ టైమింగ్ ఉన్న నటుడు. సహ నటులు కూడా అదే పాత్రలో కనిపిస్తే చిరంజీవి గొప్ప కామెడీ పండిం చగలడు. ఇప్పుడు బుల్లి రాజు తోడైన నేపథ్యంలో ఇద్దరి మధ్య కామెడీ పీక్స్ లో ఉంటుందని తెలుస్తోంది. ఇద్దరి కాంబినేషన్ సన్నివేశాలు చాలానే ఉన్నాయట. సినిమాకు ఇవే హైలైట్ గా నిలుస్తాయని తెలుస్తోంది. అలాగే లేడీ సూపర్ స్టార్ నయనతార రోల్ కూడా ఆద్యంతం కామెడీగానే ఉంటుందిట. అనీల్ హీరోయిన్లను కేవలం గ్లామర్ కే పరిమితం చేయడు. హీరోయిన్లతో మంచి సన్నివేశాల తీయగల దర్శకుడు. కథతో పాటు హీరోయిన్ పాత్రలు ట్రావెల్ అవు తుంటాయి అనీల్ సినిమాలో. నయనతారలోనూ కామెడీ టింజ్ ఉంది. అదుర్స్ లో నయన్ కామెడీ ఎంతగా వర్కౌట్ అయిందో తెలిసిందే. అదే తరహాలో 157 లోనూ అంచనా వేస్తున్నారు. ఇదంతా వర్కౌట్ అయితే గనుక 157వ సినిమా సునాయాసంగా 500 కోట్ల క్లబ్ లో చేరుతుంది. మెగాస్టార్ ఇమేజ్ కి వీళ్లందరి కామెడీ తోడైతే ఆ ఫిగర్ పెద్ద కష్టమేమి కాదు







Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**